


# వైద్యాధికారులు అందుబాటులో ఉండాలి

**పేషెంట్ లకు నాణ్యమైన వైద్యం అందించాలి**


**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

2లో...


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 03, ఆగష్టు 2025 16 పేజీలు




# అక్రమార్కులపై.. క్రిమినల్ కేసులు

**రూ.4.60 లక్షలు రికవరీ**

**మిల్లు యజమానికి, పిఎసిఎస్ సిఇఓలకు షోకాజ్ నోటీసులు**

భువనగిరి, ప్రభాతవార్త

బోగస్ రైతులను సృష్టించి ప్రభుత్వ నిధులను మింగిన అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ హరిక్రిష్ణ తెలిపారు. ధాన్యం గోల్‌మాల్, బోగర్ రైతుల సృష్టికర్తలు సెంటర్ నిర్వాహకులే.. కదులుతున్న డొంకలు అన్న శీర్షికలతో ఇటీవల వార్త దినపత్రికలో వరుస కథనాలతో అక్రమాల బాగోతాలను లోతైన వివరాలతో వెలుగులోకి తీసుకువచ్చింది. ఈ సంఘటనపై సమగ్ర

2 లో..



## ఇందిరమ్మ ఇండ్లలో పురోగతి వచ్చేలా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

పెద్ద వూర ఆగస్టు 2 ప్రభాతవార్త

ఇందిరమ్మ ఇండ్ల పురోగతి తక్కువగా ఉన్న మండలాలలో ఈ నెల 10 నాటికి 50!! పురోగతి వచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శనివారం ఆమె పెద్దవూర ఎంపిడివో కార్యాలయంలో నాగార్జున సాగర్ నియోజక వర్గ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పై ఎంపిడివోలు,ఏ ఈ, ఏ పి ఎం, పంచాయతీ

2వ పేజీలో..



2 లో..

# భర్తీ ఎప్పుడో..?

**ఇంచార్జ్ డీలర్లతో కొనసాగుతున్న రేషన్ షాపులు**

**జిల్లాలో వేధిస్తున్న రేషన్ షాపుల కొరత**

**కొత్త పంచాయతీలో ఏర్పాటుకు కలగని మోక్షం**

**నోటిఫికేషన్ జారీ చేసి మూడు నెలలు**

భువనగిరి, ప్రభాతవార్త :

ఏండ్లు గడిచిపోతున్నా యాదాద్రి భువనగిరిజిల్లాలో అనేక రేషన్ డీలర్లు ఖాళీ అయ్యి భర్తీకునోచుకోవడం లేదు. యేండ్ల తరబడి నుంచి రేషన్‌డీలర్లు ఇంచార్జ్ డీలర్ల పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి. రేషన్ షాపుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చి ముచ్చటగా మూడు నెలలు గడిచిపోతున్న నేటికీ ఖాళీలు భర్తకి నోచుకోవడం లేదు .వాస్తవంగా ఖాళీ అయినరేషన్ షాపుల డీలర్లను తక్షణమే భర్తీ చేసిప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేయాల్సి నరేషన్ బియ్యం, పంచదారను వినియోగదారులకుపంపిణీ జరగాల్సి ఉంది.యాదాద్రి భువనగిరి జిల్లాలో 2018 కు ముందు 481రేషన్ షాపులు ఉండగా, కొత్తగా ఏర్పాటైన 34గ్రామపంచాయతీలలో



# డుమ్మాలకు ఇక.. చెక్

## ఉపాధ్యాయులకు ముఖ హాజరు అమలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : ఏ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులైన, ఉపాధ్యాయులైన సమయపాలన పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆలస్యంగా విధులకు హాజరవుతే సమస్యలు ఉత్పన్నమవుతాయి. బాధ్యతాయుతమైన ఉద్యోగులు, ఉపాధ్యాయులుగా గుర్తింపు పొందాలంటే సమయపాలన పాటించాలి. పలుచోట్ల ఉపాధ్యాయులు విధులకు ఆలస్యంగా హాజరవుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఉపాధ్యాయులకు ముఖ హాజరు ను ప్రవేశపెట్టారు. విధులకు ఆలస్యంగా రాకుండా ఉండేందుకు డుమ్మా కొట్టకుండా ఉండేందుకు గాను ఫేస్ రికగ్నిషన్ ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రభుత్వము ఆదేశాల మేరకు విద్యాశాఖ అధికారులు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులకు ఫేస్ రికగ్నిషన్ కార్యక్రమాన్ని ఈనెల 1న ప్రారంభించారు.



2 లో..

**సమయపాలన పాటించేలా చర్యలు**

**ఉపాధ్యాయుల వివరాలు యాప్ లో నమోదు**

**కొనసాగుతున్న రిజిస్ట్రేషన్**

**వైద్య ఆరోగ్యశాఖలో అమలుకు చర్యలు**



## దుమ్మాకు ఇక చెక్

### (మొదటి పేజీ తరువాయి..)

మొదటి రోజున సాంకేతిక సమస్యలతో రిజిస్ట్రేషన్ చేయడము కొంత ఇబ్బంది కలిగింది. శనివారం కూడా ఉపాధ్యాయుల మొబైల్ ఫోన్లో యాప్ డౌన్లోడ్ చేసి రిజిస్ట్రేషన్ పూర్తి చేయిస్తున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుందని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. ఇప్పటికే పలు శాఖల్లో బయోమెట్రిక్ విధానము అమలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఉదయము కార్యాలయాలకు చేరుకోగానే బయోమెట్రిక్ వేయాలి. తిరిగి విధులను వెళ్లేటప్పుడు బయోమెట్రిక్ లో భాగంగా వేలిముద్రలు వేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పలు శాఖల్లో అమలు జరుగుతుంది. ఈ క్రమంలోనే ఉపాధ్యాయులకు కూడా ఫేస్ రికగ్నిషన్ అమలు చేస్తున్నారు. ఉపాధ్యాయులు నేరుగా తమ సెల్ఫోన్లో ఆన్లైన్ విధానంలో హాజరు నమోదు చేసుకునేలా టీ జి ఎఫ్ ఆర్ ఎస్ పేరుతో ప్రత్యేక యాప్ రూపొందించారు. ఈ విధానాన్ని ఈనెల 1న అమలు జరిగేలా చర్యలు చేపట్టారు. ఉపాధ్యాయులు తమ వివరాలను యాప్ లో రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. మొదటిరోజు సాంకేతిక సమస్యల కారణంగా ఉపాధ్యాయులంతా తమ వివరాలను నమోదు చేయడంలో ఇబ్బంది ఏర్పడడంతో శనివారము నమోదు చేశారు. గత సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో ఫేస్ రికగ్నిషన్ యాప్ ఉపయోగించి విద్యార్థుల హాజరు శాతాన్ని నమోదు చేస్తున్నారు. అదే తరహాలో ఉపాధ్యాయుల కూడా ప్రవేశపెట్టారు. విద్యాశాఖ కార్యాలయాల్లో ఉద్యోగులు పాఠశాలల్లో ఉపాధ్యాయులు ముఖ గుర్తింపు హాజరు అమలు చేసేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, మున్సిపల్ పాఠశాలలు, మోడల్ స్కూల్స్ లలో ఈ విధానము అమలు చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో ఆయా విద్యాసంస్థల్లో బోధన, బోధనేతర సిబ్బంది 4,542 మంది పనిచేస్తున్నారు. వీరంతా తమ మొబైల్ ఫోన్లలో యాప్ డౌన్లోడ్ చేసుకుని ఉద్యోగ వివరాలతో రిజిస్టర్ చేసుకొని లాగిన్ కావాలి. యాప్ ఇన్స్టాలేషన్ సమయంలో కార్యాలయము పాఠశాల ఆవరణ లాంగిట్యూడ్ లాటిట్యూడ్ లను టెక్నీషియన్ అప్లోడ్ చేస్తారు. ఒక్కసారి లాగిన్ అయిన తర్వాత యాప్ ప్రతిరోజు వినియోగించవచ్చు. ఉద్యోగి, ఉపాధ్యాయుడు కార్యాలయానికి, పాఠశాలకు చేరుకోగానే యాప్ ఓపెన్ చేసి క్లాక్ ఇన్ అనే ఆప్షన్ నొక్కితే సదరు ఉద్యోగి వచ్చిన సమయం ఆన్లైన్ లో సంబంధిత పర్యవేక్షణ అధికారికి చేరుతుంది. విధుల నిర్వహణ సమయము ముగిసిన తర్వాత వెళ్లేముందు క్లాక్ అవుట్ అనే ఆప్షన్ పై టచ్ చేస్తే ఉద్యోగి, ఉపాధ్యాయుడు కార్యాలయాన్ని, పాఠశాలను విడిచి వెళ్లే సమయాన్ని పనిగంటలను లెక్కించి తిరిగి సంబంధిత పర్యవేక్షణ అధికారి ఆన్లైన్లో చేరుతుంది. ఈ విధంగా ప్రతిరోజు ఉద్యోగులు ఉపాధ్యాయులు చేయాల్సి ఉంటుంది. లేని పక్షంలో విధులకు హాజరు కాలేదని తేలిపోతుంది. మెరుగైన, ఉత్తమ బోధనే లక్ష్యంగా ప్రభుత్వము ఈ విధానాన్ని అమలు చేస్తుంది. ఉపాధ్యాయులు పనిచేసే చోట నివాసం ఉండకుండా ఇతర ప్రాంతాల నుంచి నిత్యం వచ్చి వెళ్తుంటారు. ఈ క్రమంలో కొంత ఆలస్యం అవుతుంది. సమయానికి విధులకు హాజరు కావడంలేదని విమర్శలు, ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే సకాలంలో విధులకు హాజరయ్యేలా ముఖ హాజరు గుర్తింపు అమలు చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో 998 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 1483 పాఠశాలలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 488 పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులంతా యాప్ లో తమ వివరాలను నమోదు చేసుకుంటున్నారు. విద్యాశాఖ ఈ విధానాన్ని సమర్థవంతంగా మరింత పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. ఇది ఇలా ఉండగా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులు, ఇతర సిబ్బంది కూడా ఫేస్ రికగ్నిషన్ విధానాన్ని ఆగస్టు ఒకటి నుంచి అమలు చేయాలని నిర్ణయించారు. కానీ ఇంకా ప్రారంభం కాలేదు. వైద్యులు, సిబ్బంది సకాలంలో ఆసుపత్రులకు వచ్చి రోగులకు వైద్య సేవలు అందించేలా మరింత బాధ్యతను పెంచేలా ఈ విధానాన్ని ప్రవేశపెట్టేందుకు వైద్యశాఖ అధికారులు నిర్ణయించారు. ముఖ గుర్తింపు హాజరును ఆసుపత్రులలో కూడా అమలు చేయాలని అందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు. ముఖ గుర్తింపుకు సంబంధించి పరికరాలు రాకపోవడంతో అమలు లో జాప్యం జరుగుతుంది. సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 27, ఏరియా ఆసుపత్రిలో మూడు, యూపీహెచ్సీలు నాలుగు, బస్తీ దావఖానాలు 5, పల్లె దావకానాలు 122, ఆరోగ్య ఉప కేంద్రాలు 39 ఉన్నాయి. ఈ ఆసుపత్రులలో జిల్లా వ్యాప్తంగా 1500 మంది వైద్య సిబ్బంది వివిధ హోదాలలో పనిచేస్తున్నారు. వీరందరికీ ఫేస్ రికగ్నిషన్ హాజరు విధానాన్ని ప్రవేశపెట్టాలని ఆదేశాలు జారీ చేశారు. వివరాలను ఉన్నత అధికారులు కూడా పంపారు. ఇక అమలు జరగాల్సి ఉంది. రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకుగాను ఫేస్ రికగ్నిషన్ విధానాన్ని అమలు చేస్తున్నారు. సమయాన్ని పాటించక తప్పదు. లేనిపక్షంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. పరికరాలు రాగానే వైద్య ఆరోగ్యశాఖలో కూడా ముఖ గుర్తింపు హాజరు అమలు చేయనున్నారు. అత్యవసర సేవలు అందించడమే వైద్యశాఖ ప్రధాన బాధ్యత. సకాలంలో రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు సమయానికి అందించాలి. ఎంత మాత్రం నిర్లక్ష్యం చేసిన రోగులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఈ క్రమంలోనే ఫేస్ రికగ్నిషన్ విధానాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు వైద్యారోగ్య శాఖ ఉన్నత అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## భర్తీ చేసేదిఎప్పుడో..?

### (మొదటి పేజీ తరువాయి..)

వాటి సంఖ్య 515కు చేరింది. ఏడేళ్లు గడిచిపోతున్న నూతనంగా ఏర్పాటైన గ్రామ పంచాయతీలు, ఐదేండ్ల పరిపాలన ముగిసి రెండేళ్లు గడుస్తున్న కొత్తగా ఏర్పాటైన 34గ్రామపంచాయతీల్లో రేషన్ షాపులు ఏర్పాటు చేయకపోవడంతో పక్క గ్రామాల నుంచి రేషన్ డీలర్లు వచ్చి రేషన్ సరుకులు ఇవ్వాల్సిన దుస్థితి నెలకొంది. వాస్తవంగా జిల్లాలో ఖాళీగా ఉన్న రేషన్ రేషన్ డీలర్ల పోస్టులను భర్తీ చేయాలని మే 11 ,2023న నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నోటిఫికేషన్ కు కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తడంతో అప్పటి నుంచి నేటి వరకు రేషన్ డీలర్ల భర్తీకు వైపు అడుగులు పడలేదు . ఇటీవల మే 225న జిల్లాలో ఖాళీగా ఉన్న రేషన్ షాపులను భర్తీ చేసేలా రిజర్వేషన్లను రోస్టర్ వారిగా కేటాయిస్తూ కొత్త నోటిఫికేషన్ విడుదల చేసింది . ముచ్చటగా మూడు నెలలు గడుస్తున్న నోటిఫికేషన్ జారీ చేసిన రేషన్ షాప్ లో భర్తీ ప్రక్రియ నోచుకోకపోవడంతో రేషన్ సరుకులు పొందడానికి రేషన్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నూతనంగా ఏర్పాటుకావాల్సిన 34 రేషనాపులతో పాటు మరో 60 షాపులుఖాళీగా ఏర్పడడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో 94రేషన్ షాపులు ఇంచార్జ్ రేషన్ డీలర్ల పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం భువనగిరి డివిజన్ పరిధిలో60, చౌటుప్పల్ డివిజన్ పరిధిలో 34 డీలర్ పోస్టులుయేండ్ల తరబడి నుంచి ఖాళీగానే కొనసాగుతున్నా వాటినిభర్తీ చేయడానికి జిల్లా అధికార యంత్రాంగం సైతంఅటువైపు కసరత్తు చేయడం లేదు. ఇంచార్జ్ రేషన్ డీలర్లతోప్రతి నెల రేషన్ సరుకులను ఇంచార్జ్ రేషన్ డీలప్లర్యవేక్షణలో పంపిణీ చేయాల్సిన పరిస్థితి దాపురించడంతో ఎప్పుడువచ్చి ఏ రోజు రేషన్ సరుకులు పంపిణీ చేస్తారో తెలియనిగందరగోళ పరిస్థితులు నెలకొనడంతో కొన్ని ప్రాంతాల్లోరేషన్ సరుకులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల పరిధిలోని428 గ్రామపంచాయతీల్లో 515 రేషన్ షాపుల ద్వారాప్రతి నెల 2,18,962రేషన్ కార్డుల లబ్ధిదారులకు సుమారుగా4400మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేయాల్సి ఉంది.

వాస్తవంగా ఏ రేషన్ డీలర్ అయిన అనారోగ్యానికిగురై చనిపోతే సదరు కుటుంబ సభ్యులకు ప్రాధాన్యఇవ్వాల్సి ఉంది. జిల్లాలో 94 ఖాళీలు ఏర్పడి యేండ్లు గడిచిపోతున్నా వాటిని భర్తీ చేయకపో తుండడంతో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికిక్షేత్రస్థాయిలో ప్రతి నెల అనేఇబ్బందులుతలెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులుస్పందించి జిల్లాలో ఖాళీలు ఏర్పడ్డ రేషన్ డీలర్లను తక్షణమేభర్తీ చేసి నూతనంగా ఏర్పడ్డ గ్రామపంచాయతీల్లోనేరేషన్ సరుకులను భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అక్రమార్కులపై క్రిమినల్ కేసులు

విచారణ జరపాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవిన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి జిల్లా సహకార శాఖ అధికారులను ఆదేశించారు. వలిగొండ మండలం సంగెం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో బోగస్ రైతుల పేరుమీద ధాన్యం తూకం వేయకపోయినా వేసినట్లు కాఖీ లెక్కలు సృష్టించి ఏకంగా మిల్లులో ధాన్యం దిగుమతి అయినట్లు ట్రక్ షీట్లు తయారు చేసి రూ.లక్షల ప్రభుత్వ నిధులను మింగిన అక్రమార్కుల వివరాలను 'ప్రభాతవార్త' వెలుగులోకి తెచ్చింది. ఈ అక్రమాల్లో పాలు పంచుకున్న సెంటర్ ఇంచార్జీ ఉమారాణితో పాటు ప్రభుత్వ నిధులను దారి మళ్లించిన అక్రమార్కులపై క్రిమినల్ చర్యలు తీసుకునేలా జిల్లా జాయింట్ ఆదేశాల మేరకు సివిల్ సప్లై జిల్లా మేనేజర్ వలిగొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నిధులను దారి మళ్లించిన పబ్బతి శేఖర్ నుంచి రూ.2.64 లక్షలు, కాసుల బాలకిషన్ నుంచి రూ.1.60 లక్షలను రికవరీ చేయడం జరిగిందని, మరో రూ.60 వేలను కాసుల బాలకిషన్ నుంచి రికవరీ జరగాల్సి ఉందన్నారు. వాస్తవంగా పన్నాల శేఖర్‌రెడ్డి అనే రైతు కేవలం 1034 వస్తాలు తూకం వేస్తే అదనంగా మరో 500 బస్తాలను కొనుగోలు కేంద్రంలో తూకం వేసినట్లు బోగస్ రైతుల పేర్లు సృష్టించి రూ.4.68 లక్షల నిధులను కాజేసిన విషయం విచారణలో వెల్లడైందని, సంబంధిత బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వలిగొండ పోలీస్ స్టేషన్లో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఫిర్యాదు చేసినట్లు డిఎం తెలిపారు. కాగా ఈ అక్రమాలపై విచారణ జరిపిన అధికారులు వలిగొండ పిఎసిఎస్ సిఇఓతో పాటు సంగెం గ్రామంలో బోగస్ రైతుల పేర్లు సృష్టించి మిల్లులో ధాన్యం దిగుమతి చేసుకున్నట్లు ట్రక్ షీట్ బయటికి వెళ్లేలా సహకరించార్న ఆరోపణలు ఎదుర్కొంటున్న మిల్లు యజమానికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు డిఎం తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లలో పురోగతి వచ్చేలా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఇల్లు మంజూరై నిర్మించుకోనెందుకు ఆర్థిక స్థితి లేని లబ్ధిదారుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఋణ సహాయం అందించి ఇల్లు నిర్మించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఏ పి ఎం లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పూర్తిగా అర్హులే ఉండాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. అంతేకాక పాఠశాల ఆవరణ, వంటగది, స్టోర్ రూమ్ ను, పరిసరాలను, పరిశీలించారు. విద్యార్థులకు సరైన భోజనం, విద్యను అందించాలని కేజీబీవీఎస్ఓ జోత్స్న కు సూచించారు. ఆ తర్వాత ప్రాథమిక వైద్య ఆరోగ కేంద్రాన్ని సందర్శించి ఓపి రిజిస్టర్, ఏఎన్ సి, మందుల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ ఎంపీడీవో ఉమాదేవి తాసిల్దార్ శ్రీనివాస్, తదితరులుఉన్నారు

## వైద్యాధికారులు అందుబాటులో ఉండాలి

**బొమ్మలరామారం ఆగస్టు 2 ప్రభాతవార్త:**

వైద్యాధికారులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు శనివారం బొమ్మలరామారం మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. ఆసుపత్రి లో ఎంత మంది విధులు నిర్వహిస్తున్నారని,డాక్టర్, వైద్య సిబ్బంది వచ్చార లేదా అని అడిగి తెలుసుకున్నారు గర్భిణి స్త్రీ లతో మాట్లాడారు.రెగ్యులర్ గా చెకప్ కి వస్తున్నరా అని అడిగారు. మెడిసిన్స్ ఇస్తున్నారా అని గర్భిణీ స్త్రీ ని అడిగి తెలుసుకున్నారు.గర్భిణి గా ఉన్నపుడు మంచి పోషకాహారం కలిగిన ఉన్న ఆహారం తీసుకోవాలని,ఆకుకూరలు,పండ్లు , పల్లి పట్టి, గుడ్లు. తీసుకోవాలని సూచించారు. చెకప్ లు కూడా తరుచుగా చేసుకోవాలన్నారు. డెలివరీ కి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి లో మంచి వైద్య సదుపాయాలు ఉన్నాయి అని చెప్పారు. ఆశ వర్కర్స్ రెగ్యులర్ గా మీతో మాట్లాడుతున్నారా అనిపేసెంట్లను అడిగి తెలుసుకున్నారు. మండలనికి చెందిన అఖిఈ రోజు భువనగిరి ఆసుపత్రి లో డెలివరీ అయిన అఖిల కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడుతూ డాక్టర్స్ ఎలా చూసుకున్నారు అని, మీకు ఆసుపత్రి లో ఏమి అయినా ఇబ్బందులు వచ్చాయా అని అఖిల ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో ఉన్న ఆయుర్వేద ఆసుపత్రిని కూడా సందర్శించారు. రెగ్యులర్ గా డాక్టర్ ఎంత మంది వస్తున్నారని అని అడిగారు,ఏ ఏ మెడిసిన్ పేషెంట్లు తీసుకెళ్తుంటారు అని అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారులు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బోగస్ హాజరుపై 9మంది పంచాయతీ కార్యదర్శుల సస్పెండ్

### విధుల పట్ల నిర్లక్ష్యం వహించారని 6 ఎంపిఓలకు షోకాజ్ నోటీసులు

### ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతారావు

**భువనగిరి, ఆగస్టు 2 ప్రభాతవార్త**

డిఎస్ఆర్ యాప్‌లో సెల్ఫీ దిగి తమ హాజరు నమోదు చేయాల్సిన పంచాయతీ కార్యదర్శులు బోగస్ హాజరు శాతాన్ని సృష్టించారని, యాదాద్రి భువనగిరి జిల్లాలో 9 మంది పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ హనుమంతారావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆత్మకూర్(ఎం) మండలం సింగారం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆనంద్, రామన్నపేట మండలం బి.తుర్కపల్లి పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ ఖదీర్, అదే మండలంలోని పల్లివాడ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎన్.వెంకటేష్, చౌటుప్పల్ మండలం డి.నాగారం పంచాయతీ కార్యదర్శి పి.సతీష్‌కుమార్, ఇదే మండలంలోని ఎల్లంబావి పంచాయతీ, ఇంచార్జీ ధర్మోజిగూడెం కార్యదర్శి పి.రామకృష్ణ, మోత్కూరు మండలం దాచారం పంచాయతీ కార్యదర్శి పి.యాదగిరి, గుండాల మండలం వస్తకొండూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఇంచార్జీ తుర్కల షాపురం కార్యదర్శి ఎండి.ఇస్మాయిల్, అదే మండల పరిధిలోని అంబాల పంచాయతీ కార్యదర్శి టి.సైదులు, సంస్థాన్‌నారాయణపురం మండలం పల్లగట్టుతండా పంచాయతీ కార్యదర్శి పి.గంగారాములును సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించారని ఆరుగురు ఎంపిఓలు అయిన పద్మావతి, రాహుఫ్, అంజిరెడ్డి, పి.జనార్ధన్‌రెడ్డి, సలీం, నర్సింహారావులకు షోకాజ్ నోటీసులు జిల్లా కలెక్టర్ జారీ చేశారు. ఒకేసారి జిల్లాలో 9 మంది పంచాయతీ కార్యదర్శులను సస్పెండ్ చేయంతో పాటు ఆరుగురు ఎంపిఓలకు షోకాజ్ నోటీసులు జారీ కావడం ఇదే ప్రథమం.

# సర్వర్ సమస్యతో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్‌ను విడుదల చేయాలి

**-బిఆర్‌టియు నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్**



నర్సంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త

సర్వర్ సమస్యతో 2024 సంవత్సరంలో భవన నిర్మాణ కార్మికుల దరఖాస్తు చేసుకున్న క్లెయిమ్స్ పెండింగ్‌లను విడుదల చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ అన్నారు. నిర్మాణ కార్మికుల కుటుంబాల ఖాతాలో డబ్బులు జమ చేయాలని కోరుతూ శనివారం వరంగల్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ వినోదకి వినతిపత్రాన్ని శనివారం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024 సంవత్సరంలో భవన నిర్మాణ కార్మికులు సహజ మరణ, ప్రమాదమరణం చెందితే వారి కుటుంబాలు కార్మిక సంక్షేమ బోర్డుకు సహాయం కోసం దరఖాస్తు చేసుకుంటే అప్పుడున అసిస్టెంట్ లేబర్ అధికారి, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబర్ అధికారులు దరఖాస్తులను పరిశీలించి తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డుకు పంపించారన్నారు. బోర్డు దరఖాస్తులను అప్రూవల్ చేసే సమయానికి సర్వర్ సమస్య వచ్చి దరఖాస్తులను తిరిగి జిల్లా లేబర్ అధికారికి పంపించి 7నెలలు గడుస్తున్న నేటికి ఆ ఫైళ్లను బోర్డు కు పంపకుండా కాలయాపన చేయడం దారుణమన్నారు. ఎన్ని సార్లు ఈ సమస్యను దృష్టికి తీసుకుని పోయిన ఫలితం శున్యమన్నారు. ఇప్పటికైనా కార్మికులు దరఖాస్తులను పరిశీలన చేసి బోర్డు కు పంపి కార్మికుల కుటుంబాల ఖాతా లో డబ్బులు జామ చేయాలని హెచ్చరించారు. 10రోజుల్లో ఆదుకోకపోతే డీసీఎల్ కార్యాలయం ముందు కార్మిక కుటుంబాలతో కలిసి నిరాహార దీక్షలు చేస్తామన్నిరు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు, కార్మిక కుటుంబ సభ్యులు బల్లె రవి, సమకూరి రాజకుమార్, మొటూరి జీవన్, అన్నందాసు భాస్కర్, భూక్యా రవి తదితరులు పాల్గొన్నారు.

## పండ్ల కూరగాయల వ్యాపారులకు శాశ్వత పరిష్కారం చూపాలి

నర్సంపేట, ఆగస్టు 2, ప్రభాతవార్త



పండ్ల, కూరగాయల వ్యాపారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని బిజెపి పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అన్నారు. శనివారం మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రోడ్డుపైన వీధి వ్యాపారం చేస్తున్న పండ్ల, కూరగాయల దుకాణాలకు శాశ్వతమైన పరిష్కారం చూపించాలని అట్టి షాపులను కోర్టు ప్రహరీ గోడను ఒక పది ఫీట్లు సెట్ బ్యాక్ జరిపి ఇవ్వడము లేదా నిరుపయోగంగా ఉన్న అగ్రికల్చర్ గోదాముల దగ్గరికి మార్చుడమైన, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ఉన్న పహరి గోడను సెట్ బ్యాక్ చేసి ఇవ్వడం లేదా బస్టాండ్ ఆవరణలో నిరుపయోగంగా స్థలాన్ని పండ్ల షాపుల వారికి కేటాయించి వారి జీవన ఆధారం కోల్పోకుండా శాశ్వత పరిష్కారం చూపాలని, కూరగాయల వ్యాపారనికి సంబంధించిన వీధి వ్యాపారుల అందర్ని కూడా ఒక దగ్గరికి తీసుకువచ్చి అంగడిలో ఏర్పాటు చేసినటువంటి బిల్డింగ్‌లో వారికి స్థలం కేటాయించి వీధి వ్యాపారులను రోడ్డు మీద పడకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ సీనియర్ నాయకులు ఠాకూర్ శివంజన్ సింగ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ఠాకూర్ విజయ్ సింగ్, కందగట్ల నాగరాజు, కార్యదర్శి చేను నరేష్, మాస్ శివ, కోశాధికారి నిశాంత్ యువమోర్చా జిల్లా కార్యదర్శి చిలువేరు అన్వేష్ మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పివైఎల్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కానుగుల రంజిత్ ఎన్నిక

దుగ్గొండి, ఆగస్టు 2, ప్రభాతవార్త



మండలంలోని దేశాయపల్లి గ్రామానికి చెందిన కానుగుల రంజిత్ ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ చదువుకునే సమయంలో పిడిఎస్‌యు విద్యార్థి సంఘంలో నర్సంపేట డివిజన్ నాయకుడిగా పనిచేశారన్నారు. దుగ్గొండి, నల్లబెల్లి మండలాల కార్యదర్శిగా పనిచేసి రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడ్డారన్నారు. నర్సంపేట డివిజన్‌లో విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తూ జిల్లా నాయకుడిగా ఎంపికైనట్లు తెలిపారు.

## సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం

దుగ్గొండి, ఆగస్టు 2, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటిదని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుడ్డెల్గులపల్లి గ్రామంలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరచాలన్నారు. రాభోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సంక్షేమాన్ని తుంగలో తొక్కి అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని అదోగతి పాలు చేశారన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా నిరంతరం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్, మండల వర్కింగ్ ప్రెసిండ్ ఒలిగె నర్సింగరావు, క్లస్టర్ ఇంచార్జిలు రాము, రాజు, మండల కార్యదర్శి రోహిత్, ప్రచార కార్యదర్శి కూరతోట సురేష్, కోశాధికారి జంగిలి రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు జంగిలి నగేష్, నాయకులు రవి, గుండెకారి సునిల్, కొలుగూరి సుమన్, రమేష్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఆప్కారి అధికారులు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 2

నార్కెట్పల్లి మండలం చిప్పలపల్లి గ్రామంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో నల్గొండ డివిజన్ ఆప్కారి సిఐ బి.ప్రసాద్,ఎస్ఐ బాలవర్ధన్, కానిస్టేబుల్ రామస్వామి నాగరాజులు శనివారం ఆసిఫ్ నగర్ రాచకాల్వ కట్టకు ఖర్జూర ,ఈత మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ వై.శ్రీదేవి, కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు పి వాసు,ఉపాధ్యక్షులు బత్తిని రమేష్ గౌడ్,కార్యదర్శి పనసము ధనుంజయ గౌడ్,ఉప సర్పంచ్ బత్తిని రాంబాబు,రామ నరసయ్య,సత్తయ్య,పాపయ్య,శంకరయ్య , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## అమృతంతో సమానం ముర్రుపాలు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 2

పుట్టిన బిడ్డలకు ముర్రుపాలు అమృతంతో సమానం అని అన్నారు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరిత.ప్రపంచ తల్లిపాలా దినోత్సవం లో భాగంగా ఆగష్టు 1 నుండి 7 వరకు తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమంను శనివారం మండలంలోని చిన్న నారాయణ పురం గ్రామం లో నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత గురించి, పుట్టిన గంట లోపు ముర్రు పాలు పాటించడం గురించి, ముర్రు పాల ప్రాముఖ్యత గురించి వివరిస్తూ పుట్టిన బిడ్డలకు 6 నెలల వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని, నీరు గాని, అదనపు ఆహారం గాని ఏమీ అవసరం లేదు అని 6 నెలలు నిండిన తరువాత నే అదనపు ఆహారం అందించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్ విజయ సుధా, అంగన్వాడీ టీచర్ నిర్మల ఆశ, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## వ్యాదినిరోధక శక్తి అధికంగా గల తల్లి పాలు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 2

ఐసిడిఎస్ నకిరేకల్ ప్రాజెక్టులో భాగంగా మండలంలోని అక్కెనపల్లి సెక్టారు,పల్లెపహాడ్ అంగవ్వాడీ. కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లిపాల యొక్క ప్రాముఖ్యత గురించి, తల్లిపాలలో ఉండే పోషణల గురించి వివరించారు. బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు పట్టించాలని, పుట్టిన వెంటనే తల్లిపాలలో కొలెస్ట్రాల్ ఎక్కువ ఉంటుందని, బిడ్డకు వ్యాధులు రాకుండా వ్యాధి నిరోధక శక్తి ఎక్కువ ఉంటుందని తల్లి పాలు ఇస్తే తల్లికి. బిడ్డకు అనుబంధం, ప్రేమ, ఆప్యాయతలు ఎక్కువగా ఉంటాయని వివరించారు. గర్భిణిగా ఉన్నప్పుడు తల్లి మంచి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి అని తెలిపారు. ఆకు కూరలు, ప్రతిరోజూ తీసుకో వాలని, ప్రతినెలా వైద్య పరీక్షల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ, బాలింతలు , పిల్లల తల్లులు, ఐసిడిఎస్ సూపక్ వైజర్ అంజలి, అంగన్వాడి టీచర్లు వి.హేమలత, ఆర్.మైమా,డి.సౌజవ్య,జె.జ్యోతి, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఏకాగ్రత తో చదవాలి

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 2



విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలని మోటివేషనల్ స్పీకర్ గూడూరు అంజిరెడ్డి విద్యార్థులకు సూచించారు. శనివారం లయన్స్ క్లబ్ నల్లగొండ ఆదర్శ మరియు ఇంపాక్ట్ ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో యువ వికాసం కార్యక్రమం లో భాగంగా నార్కెట్ పల్లి మండలం లోని బ్రాహ్మణ వెల్లంల జిల్లాపరిషత్ హై స్కూల్, చిట్యాల మండలం పెద్ద కాపర్తి జిల్లాపరిషత్ హై స్కూల్ లలో లక్ష్య సాధన అంశం పై విద్యార్థులకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అధ్యక్షులు లయన్ రమేష్ పెండ్యాల, పూర్వ అధ్యక్షులు లయన్ వెంకటేశ్వర్లు నాలం,లయన్ మాజీ జోన్ చైర్ పర్సన్ లయన్ ప్రభాకర్ రావు సంధినేని, లయన్ విప్లవ కుమార్ నేతి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ వైద్యశాలను తీర్చిదిద్దుతా...

## 3 కోట్ల 66 లక్షల రూపాయలతో త్వరలోనే సిటి స్కాన్ ప్రారంభం

### కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

*కోదాడ, ఆగస్టు 2, ప్రభాతవార్త;*

కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ కు దీటుగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 10 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో 26 కోట్ల రూపాయలతో వంద పడకల ఆసుపత్రిని నిర్మిస్తున్నట్లు తెలిపారు.



త్వరలోనే 3కోట్ల 66 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ యంత్రం అందుబాటులోకి వస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాలోనే మొట్టమొదటిసారిగా కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఒక డాక్టర్ ముగ్గురు స్టాఫ్ నర్సులతో కలిపి జాతీయ రాబిస్ కంట్రోల్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడంతో పాటు పుట్టుకతో బరువు తక్కువ ఉన్న పిల్లలందరికీ రిహాబిటేషన్ సెంటర్ ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో జరుగుతున్న పనుల్లో వేగం పెంచాలని సిబ్బందికి సూచించారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెడ్ డాక్టర్ దశరథ, కమిషనర్ రమాదేవి, వైద్యులు అభిరామ్, వైష్ణవి, నరసింహ, నాయకులు కేఎల్ఎన్ ప్రసాద్, సామినేని ప్రమీల, కందుల కోటేశ్వరరావు, కమదన చందర్ రావు, మధు, ఈదుల కృష్ణయ్య, రామినేని శ్రీనివాసరావు, డాక్టర్ బ్రహ్మం, బాగ్దాద్, భాజాన్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.




# నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

*నడిగూడెం, ఆగస్టు 2, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని బృందావనపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన పుట్ట రామాంజనేయులు గౌడ్ (చిట్టయ్య ) శనివారం దశ దిన కార్యక్రమం గ్రామంలో జరిగింది మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిట్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కాసాని ఉపేందర్, మాజీ ఎంపిటిసి గోలి సునీత వెంకన్న, పుట్ట సీతయ్య, కంభం పాటి నాగేశ్వరరావు, ఎర్ర నర్సిరెడ్డి, పుట్ట వెంకన్న, సొంటి అంజయ్య, దనయ్య, మామిడి శ్రీను, పుట్ట ప్రవీణ్, పుట్ట మహేష్, టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి



*కోదాడ, ఆగస్టు 2, ప్రభాతవార్త:*

ముత్యాలమ్మ తల్లి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న ముత్యాలమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోదాడ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ అమ్మవారి పండుగను ఘనంగా జరుపుకోవాలని, అమ్మవారి కరుణా కటాక్షంతో పట్టణం అన్ని రంగాల్లో దినదిభివృద్ధి చెందాలని, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పైడిమర్రి వెంకటనారాయణ, రామినేని శ్రీనివాసరావు, ఈదుల కృష్ణయ్య, కేఎల్ఎన్ ప్రసాద్, డాక్టర్ బ్రహ్మం, హాస్పిటల్ సూపరిండెంట్ దశరథ, కమిషనర్ రమాదేవి, సుశీల రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎత్తిపోతల కు నీరు విడుదల

*నడిగూడెం, ఆగస్టు 2, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ఎల్ 35 ఎత్తిపోతల పథకం పరిధిలో సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. లిఫ్ట్ చైర్మన్ మండల అంతయ్య నీరు విడుదల చేశారు. సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేయడంతో మండలంలోని ఎత్తిపోతల పథకాల కింద వ్యవసాయ పనులు వేగవంతం చేశారు.

నాట్లు వేస్తున్నారు. ఎల్ 35 నీరు విడుదల చేయడంతో నిర్దేశించిన ఎకరాలకు నీరంది రైతులకు ప్రయోజనం కలగనుంది. లిఫ్ట్ పరిధిలోని నారాయణపురం, బృందావనపురం, వేణుగోపాలపురం, నడిగూడెం, సిరిపురం తదితర గ్రామాల లో వ్యవసాయ భూములకు నీరు అందుతుంది. దీంతో రైతులకు సాగునీటి సమస్య లేకుండా పోయింది. ఎత్తిపోతల పథక నీరు విడుదలతో వ్యవసాయ పనులు మరింత ఊపందుకోనున్నాయి.

# మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

*తుర్కపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త*

త్తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన కోడూరు లక్ష్మి ఇటీవల మరణించడంతో ఆమె కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో 50 కిలోల బియ్యాన్ని శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు పనగట్ల సుదర్శన్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డమీది నిఖిల్ గౌడ్ ,ఒగ్గు కృష్ణ ,గడ్డమీది శివ ,ఒగ్గు సత్యనారాయణ, మారగాని ప్రవీణ్, దాచుపల్లి రాజు, బద్రి సాయి, వల్లపు మహేష్, ధరావత్ బలరాం, పాల్గొన్నారు

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ఆదాయం



*నడిగూడెం ఆగస్టు 2, ప్రభాతవార్త:*

నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ కోదాడ డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్ అన్నారు. నడిగూడెం గ్రామం లో నల్లపాటి శ్రీనివాస్ రావు వ్యవసాయ క్షేత్రం లో నూతనగా సాగు చేస్తున్న ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమం ను అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కోదాడ డివిజన్ లో పంట చేతికి వచ్చిన తోటలు ఉన్నాయని చెప్పారు. ఈ ప్రాంతం లోని రైతు లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయుతిలను సద్వినియోగం చేసుకొని ఆయిల్ ఫామ్ తోటలను సాగుచేసి అధిక ఆదాయం పొందాలని కోరారు. ఆయిల్ పామ్ పంటకు కూలీ ఖర్చులు తక్కువ అని ,కోతుల, దొంగల బెడదలేద ఉండదని అన్నారు. ఆయిల్ ఫామ్ పంటను ప్రభుత్వం నిర్ణయుంచిన ధరకు ప్రభుత్వం నియమించిన కంపెనీ వారే విక్రయస్తారని దళారుల ప్రమేయం ఉండదు అన్నారు. ఈ కార్యక్రమంలో పతంజలి క్షేత్ర సహాయకులు తొండల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో కంపచెట్లతో ఉన్న కాలువను శుభ్రం చేసి నీటినందించాలి

*మునగాల ఆగస్టు 2 ప్రభాతవార్త*



శిథిలావస్థలో కంపచెట్లతో కూడుకున్న కాలువను శుభ్రం చేసి నీటి నందించాలని కొక్కిరేణి లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ మేదరమెట్ల. వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకొక్కిరేణి లిఫ్ట్ ఇరిగేషన్ ఎల్ 30 !!31 కాలువల పరిస్థితి శిథిలా వ్యవస్థలో ఉన్నాయని అనేకసార్లు ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడంతో చివరి భూములకు నీరు అందించలేని పరిస్థితి దాపరించిందన్నారు. ఈ ఖరీఫ్ సీజన్ కి సాగు నీటి విడుదల చేసి ఇన్ని రోజున అయినప్పటికీ కాలువలు శిథిలా వ్యవస్థలో ఉండి మట్టితో పూడిపోయి చెట్లు, గడ్డి తో అల్లుకు పోయాయన్నారు . అధికారులు పట్టించు కోకపోవడంతో రైతులే శ్రమదానంతో కాలువలో ఉన్న కంప చెట్లు తొలగించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు కాలువలను పరిశీలించి వాటిని మరమ్మత్తులు చేయవలసింది గా ఆయన కోరారు.

# పరిసరాల పరిశుభ్రత పాటించాలి



*నడిగూడెం, ఆగస్టు 2, ప్రభాతవార్త:*

కస్తూరిబా బాలికల విద్యా నిలయంలో శనివారం వర్షా కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్ అవగాహన కల్పించారు. వర్షా కాలంలో వర్షాలు పడడం వలన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం తో దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని వృద్ధి చెంది కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, మెదడు వాపు, బోదకాలు వస్తాయని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పాఠశాల లోని వంటశాలని సందర్శించి తగు సూచనలు అందించారు. విద్యార్థినిలు అందరూ గోర్లు కత్తిరించుకోవాలన్నారు. వర్షాకాలంలో తడి బట్టలు వేసుకోరాదని పూర్తిగా తడి ఆరిన బట్టలు మాత్రమే వేసుకోవాలన్నారు. తప్పకుండా చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలన్నారు. ఆగస్టు 11న నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం నాడు ప్రతి ఒక్కరూ ఆల్బెండజోల్ మాత్రలు తప్పక వేసుకోవాలని అన్నారు. ఈ వర్ష కాలంలో నీరు కలుషితం కావడం వలన, కలుషితమైన ఆహార పదార్థాలు , ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం తో టైఫాయిడ్, నీళ్ల విరేచనాలు, బంక విరేచనాలు సంభవించే అవకాశం ఉన్నందున వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, నీళ్ళు కాచి వడబోసి త్రాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్, ఆరోగ్య విస్తరణ అధికారి చంద్రశేఖర్రాజు, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఏఎన్ఎం సుజాత, ఆశ సునిత, కస్తూరిబా బాలికల విద్యాలయం ఏఎన్ఎం సుజాత, ఉపాధ్యాయినిలు విజయ, సునిత విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పోస్ట్ ఆఫీస్ ద్వారానే వేతనాలు ఇవ్వాలి

*నడిగూడెం, ఆగస్టు 2, ప్రభాతవార్త:*

మండలంలో ని వేణుగోపాలపురం గ్రామంలో శనివారం జరిగిన మహిళ ఆక్సలరీ శాఖ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడారు. ఉపాధి హామీ కూలీలకు పోస్ట్ ఆఫీస్ ద్వారానే కూలి డబ్బులు చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు పోస్ట్ ఆఫీస్ ద్వారా కాకుండా ఆధార్ లింక్ ఉన్నా జీరో అకౌంట్ బ్యాంకులలో డబ్బులు వేయడం ద్వారా ఆ అకౌంట్లో రన్నింగ్ లేనందున డబ్బులు రాక కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పోస్ట్ ఆఫీస్ ద్వారానే చెల్లింపులు చేయాలని ఆయన కోరారు. కూలీలకు చెల్లించాల్సిన ఉపాధి హామీ నిధులు వెంటనే చెల్లించాలని పశువుల కొట్టాలు వేసుకున్న వారికి ఆరు నెలలుగా బిల్లులు ఇవ్వలేదని వెంటనే వారి బిల్లులు చెల్లించాలని అన్నారు. ఈ సమావేశంలో శాఖా కార్యదర్శి సంపత్ పిచ్చయ్య, సంపతి అచ్చమ్మ, కవిత, మాతంగి లింగమ్మ, సంపత్ రాధ, ఏతాకుల రజిని, బుచ్చమ్మ, సంపత్ శ్రీలత, మాసి పూజిత, రాంబాయి, సంపత్ కళ్యాణి, పున్నమ్మ, సంపతి అచ్చమ్మ, బెజవాడ గోపాల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయంలో ఉచిత వైద్య శిబిరం

*భువనగిరి రూరల్ ఆగస్టు 2 ప్రభాతవార్త :*

జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థినులకు రోటరీ క్లబ్ అధ్యక్షులు పలుగుల ఆగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి నేత్ర,దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం కేంద్రీయ విద్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వైద్య శిబిరాన్ని, మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా విద్య, వైద్యం మంచినీరు, పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రోటరీ క్లబ్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం, రోటరీ కార్యదర్శి తవిటి వెంకటనారాయణ, కోశాధికారి ఇటిక్యాల దేవేంద్ర చారి, మాజీ అధ్యక్షులు శెట్టి బాలయ్య, ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ హనుమంత్



రెడ్డి, గడ్డం జాన ప్రకాష్ రెడ్డి, బాలేశ్వర్, నర్సింగరావు,సత్యనారాయణ రెడ్డి, అశోక్ కుమార్ గౌడ్, రమేష్ బాబు,బండారి శ్రీనివాసరావు, బర్రె జహంగీర్, కూర వెంకటేష్,తంగళ్ళపల్లి రవికుమార్, పోత్నక్ ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు 6000 పెన్షన్ ఇవ్వాలి

## ..వికలాంగులకు ఉచిత బస్ సౌకర్యం కల్పించాలి

*వలిగొండ ఆగస్టు 2 ప్రభాతవార్త :*



స్థానిక మార్కెట్ చర్చి కాలనీలో వికలాంగుల హక్కుల జాతి వేదిక ఎన్ పి ఆర్ డి టౌన్ కమిటీ సమావేశంలో సభ్యత్వం క్యాంపెన్లో ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారంగా వికలాంగులకు 6000 రూపాయల పెన్షన్ వెంటనే ఇవ్వాలని,అదేవిధంగా గత మూడు సంవత్సరాలుగా వికలాంగుల పెన్షన్ విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిరక్ష ్యంగా ఉన్నాయని, అర్హులైన వికలాంగులందరికీ పెండింగ్ ఉన్న పెన్షన్లను విడుదల చేయాలని,వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, వికలాంగులకు కేంద్ర ప్రభుత్వం 2011 నుండి ఇప్పటివరకు 300 రూపాయలు పెన్షన్ ఇస్తుంది. ఇప్పటికీ 300 రెట్లు ధరలు పెంచి వికలాంగులకు పింఛను 300 రూపాయలు మాత్రమే ఇస్తుంది ఈ విధంగా ఇవ్వడం దుర్మార్గమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వికలాంగులకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, వికలాంగుల నిరుద్యోగులకు బ్లాక్ లాంగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని,వికలాంగులకు నిరుద్యోగ భృతి 3016 రూపాయలు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్లల్లో ఐదు శాతం వాటా కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, వికలాంగులకు స్థలం లేని వాళ్లకు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కట్టేయాలని, వికలాంగుల స్వయం ఉపాధి కోసం కేటాయించిన రుణాల యూనిట్ల సంఖ్యను పెంచాలని, అదేవిధంగా గతంలో దరఖాస్తు చేస్తున్న వికలాంగుకు రుణాలను కేటాయించకుండా వారిని మోసం చేయడం తగదని, వెంటనే గతంలో దరఖాస్తు చేసిన వికలాంగులు అందరికీ ఏలాంటి షరతులు లేకుండా యూనిట్లను పెంచి రుణాలను విడుదల చేయాలని, సహాయ పరికరాలు అవసరం ఉన్న వికలాంగులందరికీ కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేటెడ్ పోస్టుల్లో వికలాంగులకు ఐదు శాతం కేటాయించి అమలు చేయాలని,లేనిపక్షంలో పెద్ద ఎత్తున వికలాంగులను సమీకరించి పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు

# పొద్దుటూరు గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలి



*వలిగొండ ఆగస్టు 2 ప్రభాతవార్త*

: మండలంలోని పొద్దుటూరు ఏదుల్లగూడెం గ్రామాలకు చెందిన ప్రజలకు, విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని వెంటనే కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం భువనగిరి నల్గొండ నాగరాజు ప్రధాన రహదారి ఏదుళ్ళగూడెం స్టేజి వద్ద నిర్వహించిన రాస్తారోకో సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ అధికారులకు పొద్దుటూరు ఏదుల్లగూడెం గ్రామాలకు బస్సు సౌకర్యాలని కల్పించాలని అనేకసార్లు విజ్ఞప్తులు చేసిన ఏమాత్రం పట్టించుకోవడంలేదని దీనిపై స్థానిక ఎమ్మెల్యే కు కూడా ప్రజలు విజ్ఞప్తి చేసిన నేటికీ బస్సు సౌకర్యం కల్పించలేదని వలిగొండ మండల కేంద్రానికి ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న అనేకమంది పేద విద్యార్థులు ప్రైవేటు వాహనాల్లో వందల రూపాయలు ఖర్చు చేసి ప్రయాణం చేయాల్సి వస్తుందని,కొంతమంది డబ్బులు చెల్లించే స్తోమత లేక పొద్దుటూరు నుండి ఎదుల్లగూడెం స్టేజి వరకు నాలుగు కిలోమీటర్లు కాలినడకన వస్తున్నారు. భువనగిరికి ఇతర పనుల కోసం వెళ్లే అనేకమంది ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ఆర్టీసీ అధికారులు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి పొద్దుటూరు ఏదుళ్ళగూడెం గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు.వారం రోజుల్లో అధికారులు స్పందించని పక్షంలో ఇరు గ్రామాల ప్రజల్ని సమీకరించి భువనగిరి నల్గొండ రహదారిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దుబ్బ లింగం, మండల నాయకులు భూమి బాల శంకర్, నాయకులు బత్తుల నరసింహ,పెద్ద బోయిన భీమరాజు, తాళ్ల రవి, గడ్డం సుదర్శన్,గ్రామస్తులు దుబ్బ సాయి, పెద్ద బోయిన రాము, దుబ్బ బాలస్వామి, జీలకపల్లి దుర్గయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టాలు ఇచ్చిన పేదలకు స్థలాన్ని కేటాయించాలి

*భువనగిరి రూరల్ ఆగస్టు 2 ప్రభాతవార్త*


:భువనగిరి పట్టణంలో 7 వందల సర్వే నెంబర్ భూమిలో ప్రభుత్వం107 మంది పేదలకు పట్టా సర్టిఫికెట్లు జారీ చేసి 20 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు స్థలాన్ని కేటాయించలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి స్థలాన్ని కేటాయించాలని శనివారం ఆర్డీవో కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ మాట్లాడుతూ జూన్ 6న 700 సర్వే నెంబర్లో పేదలు గుడిసెలు వేసుకుని ధర్నా చేపట్టగా సంఘటనా స్థలానికి తహసిల్దార్, ఆర్డీవో, సబ్ కలెక్టర్ హాజరై మాట్లాడుతూ నెల రోజులలో హద్దు రాళ్లు ఏర్పాటు చేసి స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి సర్వేలు చేయకుండా అధికారులు కాలయాపన చేస్తున్నారని అన్నారు. కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు వనం రాజు, కల్లూరి నాగమణి, వల్లం దాసు అంజయ్య,దండుగిరి , ఈర్ల రాహుల్, కొత్త లక్ష ్మయ్య, గుడి శవాసుల పోరాట కమిటీ సభ్యులు దొడ్డి శంకర్, సత్తిబాబు, ఇక్కుర్తి కళావతి , అరుణ, భాగ్య, స్రవంతి, ఇందిరా, ఎస్.కె నజీర్ ఎండి గౌసియా హేమలత మధుమతి, పద్మ, సావిత్రి ,లు పాల్గొన్నారు.

# రైతులకు పి ఎం కిసాన్ నిధులు జమ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి

*మాడుగులపల్లి, ఆగస్టు 02ప్రభాత వార్త*

కేంద్ర ప్రభుత్వం రైతులకు పి ఎం కిసాన్ నిధుల కింద, నాలుగ నెలలకోసారి మూడు విడుతలుగా సంవత్సరానికి ఆరువేల రూపాయలను అందిస్తుందని, 20 వ విడత అందించే నిధులను ప్రధాని నరేంద్ర మోడీ శనివారం విడుదల చేయాగా, మండల వ్యాప్తంగా భూమి కలిగిన రైతుల ఖాతాల్లో జమ అయి నట్లు బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల లో బీజేపీ పార్టీ తప్పక పోటీలో ఉంటుందని గెలుపే లక్ష ్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని మాట్లాడారు.

# భువనగిరి వార్త



# పెద్దమ్మ ఆలయంలో గోలి పూజలు

*బీబీనగర్, ఆగస్టు 2 ప్రభాతవార్త:*



మండలంలోని కొండమడుగు గ్రామ పరిధిలో గల శ్రీ పెద్దమ్మ ఆలయంలో బోనాల ఉత్సవాల సందర్భంగా శనివారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి భాషబోయిన పెంటయ్య, ముదిరాజ్ ఆలయ కమిటీ చైర్మన్ ముదిరాజ్, పొన్న మహేష్, పెంటబోయిన రాము, ఆరుముళ్ళ జహంగీర్, రాజ మల్లేష్, అంజయ్య, బాలయ్య, నవీన్, మల్లేష్, వెంకటేష్, బాలయ్య, శ్రీరాములు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కంఠమహేశ్వర స్వామి ఆలయంలో శ్యామ్ గౌడ్ పూజలు

*బీబీనగర్, ఆగస్టు 2 ప్రభాతవార్త:*



మండలంలోని కొండమడుగు గ్రామంలో గల శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాల సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల సందర్భంగా దివంగత దేశం లక్షి ్మ నరసింహ గౌడ్ ల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యావ వెంకటేష్, కారోబార్ సంజీవరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ బత్తుల శ్రీనివాస్ గౌడ్, బండమీధి జంగయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ దేశం ముత్యాలు, దేశం శ్రీనివాస్, పంజాల ఆంజనేయులు గౌడ్, రంగ గోపాల్ గౌడ్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, కొండల్, శ్రీకాంత్, భరత్, దేశం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా బోనాలు

*బీబీనగర్, ఆగస్టు 2 ప్రభాతవార్త:*

తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బోనాలు మండల పరిధిలోని కొండమడుగు జైనపల్లి గ్రామాల్లో ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి. పెద్దమ్మ, దుర్గమ్మ, కంఠమహేశ్వర స్వామి, బీరప్ప ఆలయాల వద్ద శనివారం బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గ్రామాలలో శ్రావణమాసం సందర్భంగా జరిగే బోనాల ఉత్సవాల సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో నైవేద్యాలను వండి బోనంతో గ్రామదేవతలకు ఊరేగింపుగా డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య పురవీధుల గుండా ఆలయానికి చేరుకొని అమ్మవార్లకు ముక్కులు చెల్లించుకున్నారు. పిల్ల, జెల్లా, గొడ్డు, గోదాను చల్లగా చూడాలి తల్లి అంటూ మొక్కులు తీర్చుకున్నారు. కొండమడుగు గ్రామంలో గల పెద్దమ్మ ఆలయంలో పేదరాశి పెద్దమ్మ కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కంఠమహేశ్వర స్వామి ఆలయంలో సత్యనారాయణ వ్రతం నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# ప్రైవేట్ స్కూల్‌లకు పోటీగా అంతంపేట ప్రభుత్వ పాఠశాల !!

## విశ్వాసం నింపుతున్న విద్యా శుద్ధ

*గట్టుప్పల్, ప్రభాతవార్త ఆగస్టు 2:*

గట్టుప్పల్ మండల పరిధిలోని అంతంపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాల తాజాగా విద్యార్థుల సంఖ్యలో రెట్టింపు వృద్ధిని సాధించి, స్థానికంగా ఆదర్శంగా నిలుస్తోంది. గత ఏడాది కేవలం 47 మంది విద్యార్థులతో ప్రారంభమైన ఈ పాఠశాలలో ప్రస్తుతం 91 మంది విద్యార్థులు చేరారు. ఈ విజయానికి ప్రధాన కారకులు అక్కడి ఉపాధ్యాయుల సమర్థ ప్రయత్నాలు. వారు ఇంటింటికీ వెళ్లి విద్యా పరమైన అవగాహన, బడిలోని వసతుల వివరాలు తల్లిదండ్రులకు వివరించారు. ఈ కృషికి మంచి ఫలితం దక్కింది. పాఠశాలలో తరగతి గదులు, మరుగుదొడ్లు, శుద్ధ తాగునీరు, విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, పరిశుభ్రమైన ఆవరణ పిల్లల రాకకు ఆహ్వానం పలుకుతోంది. ఈ విషయాన్ని ప్రధానోపాధ్యాయులు ఐతరాజు నాగయ్య తెలియజేస్తూ, గ్రామస్తులంతా తమ పిల్లలను ఈ



బడిలో చేర్పించేందుకు ఉత్సాహంగా ఉన్నారని పేర్కొన్నారు. మానవతా విలువలతో కూడిన బోధవిద్యార్థులు గైర్హాజరైతే, తల్లిదండ్రులకు వెంటనే చరవాణి ద్వారా సమాచారం ఇవ్వడం లేదా ఇంటికి వెళ్లి తెలుసుకోవడం. మధ్యాహ్న భోజనాన్ని ఉపాధ్యాయులే ముందు తిని, నాణ్యత తనిఖీ చేసిన తర్వాతే విద్యార్థులకు వడ్డించడం. చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ, అదనపు తరగతులు నిర్వహణ. ప్రతి విద్యార్థి పుట్టినరోజును పాఠశాలలో జరపడం, ఉపాధ్యాయులే తమ ఖర్చులతో చాక్లెట్లు అందించడం. గోడలపై తెలుగు వర్ణమాలతో చిత్రాలు వేసి విద్యను చిత్రాల ద్వారా బోధిస్తున్న ఉపాధ్యాయురాలు పిల్లల్లో ఆసక్తిని పెంచుతున్నారు. ఈ ప్రయోగాత్మక పద్ధతులు విద్యకు కొత్త ఒరవడిని చూపిస్తున్నాయి. అంతంపేట ప్రధానోపాధ్యాయుడు అయితరాజు నాగయ్యకు తల్వార్ తాత ఘన సన్మానంఅదే గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయితరాజు నాగయ్య తల్వార్ తాత టీవీ యజమాని తల్వార్ తాత ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తల్వార్ తాత మాట్లాడుతూ:ఇలాంటి ఉపాధ్యాయులు బడికి మాత్రమే కాదు, సమాజానికే గౌరవాన్ని తీసుకురాగలరు. నాగయ్య విద్యా వ్యవస్థకు అంకితంగా సేవ చేస్తున్న ఉదాహరణ. "మానవీయత, క్రమశిక్షణ, నైతికత కలగలిపిన విద్యను అందిస్తున్నంతమట్టుకు, అంతంపేట పాఠశాల నూతన ఆశలకు ప్రతీకగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో ఎర్ర సాయికుమార్ గ్రామస్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొని అభినందనలు తెలిపారు.

## అప్పుడే పుట్టిన పిల్లలకు ముర్రుపాలు ఇవ్వాలి

*కొండమల్లేపల్లి,2ఆగష్టు,ప్రభాతవార్త:*

అప్పుడే పుట్టిన పిల్లలకు వెంటనే తల్లులు ముర్రుపాలు ఇవ్వాలని అంగన్వాడీ సూపర్వైజర్ మంజుల అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శనివారం మండల పరిధిలోని చిన్న అడిశర్లపల్లి, గుడితండాలోని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాలపై బాలింతలకు ,గర్భిణీలకు ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లలకు ముర్రుపాలు పట్టించడంద్వారా పిల్లలు ఆరోగ్యవంతంగా పెరుగుతారని అన్నారు. గర్భిణీలు ఆకుకూరలు, కూరగాయలు, చేపలు, గుడ్లు ఆహారంలో భాగంగా తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వంఅంగన్వాడీలద్వారా అందించే పాలు, గుడ్లు, బాలామృతం, మధ్యాహ్న భోజనం, ఎగ్ బిర్యానీలను బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు భాగమ్మ, అంజలి, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# కంటి సమస్యతో బాధపడేవారికి సొంత ఖర్చుతో ఆపరేషన్లు : కోమటిరెడ్డి

*చండూరు,2ఆగష్టు,ప్రభాతవార్త:*

కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్‌పేరుతో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరూ కంటి సమస్యతో బాధపడకుండా ఉండేందుకు స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఉచిత కంటి వైద్యశిబిరాలకు శ్రీకారం చుట్టారు. ఇందులోభాగంగా ఇప్పటివరకు 5 విడతలుగా 853 మందికి కంటి ఆపరేషన్లు చేయించారు. మునుగోడు మండలంలో నిర్వహించిన మొదటి విడతకంటి వైద్య శిబిరంలో216 మందికి, 2వ విడతలో 108మందికి, అదేవిదంగా చండూరు మున్సిపాలిటీ ప్రజలకు మునుగోడులో





నిర్వహించిన 3వ విడత శిభిరంలో 129మందికి, నాంపల్లి మండల ప్రజలకు నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిభిరం ద్వారా 229, మర్రిగూడ మండల కేంద్రంలో 5వ విడత శిభిరంలో 171మందికి కంటి పరీక్షలు నిర్వహించి అపరేషన్లు పూర్తి చేయించారు. నియోజకవర్గ వ్యాప్తంగా కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి తల్లి ,తండ్రికి పెద్ద కొడుకులా మారీ కంటి ఆపరేషనన్లు చేయిస్తున్నారు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి. రాబోయే మూడున్నర సంవత్సరాలలో నియోజకవర్గవ్యాప్తంగా ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడకుండా ఉండాలని ప్రణాళిక రూపొందించారు. ఆ ప్రణాళికలో భాగంగానే 10వేల మందికి కంటి శస్త్రచికిత్సలు చేయించేలా టార్గెట్ పెట్టుకున్నారు.

## నిరుపేద యువకుడి ప్రాణాలు కాపాడిన కోమటిరెడ్డి

*చండూరు రూరల్,2ఆగష్టు,ప్రభాతవార్త:*



నిరుపేద యువకుడి ప్రాణాలు కాపాడి మరోమారు మానవత్వం చాటుకున్నారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి. చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన జెరిపోతుల రమేష్‌గౌడ్‌కు హార్ట్‌బీట్ తక్కువగా ఉండటంతో అత్మవసరంగా పేస్‌మేకర్ అమర్చాల్సిన అవసరం ఏర్పడింది. చేతిలో చిల్లిగవ్వ లేకుపోవడంతో ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో తెలియక ఆలోచనలోపడ్డారు. విషయం గ్రామానికి చెందిన రమేష్ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వివరించారు. దీంతో వెంటనే స్పందించి ఎమ్మెల్యే, వైద్యఖర్చులకోసం ఆసుపత్రికి అయ్యే లక్ష రూపాయలను అందజేసి నిరుపేద కుటుంబాన్ని నిలబెట్టారు. ఆపదలో సహాయం చేసిన ప్రాణంనిలబెట్టడంతో ఆ కుటుంబం చేతులెత్తి నమస్కరిస్తూ, జీవితాంతం రుణపడి ఉంటామని తెలియజేశారు.

## బిడ్డకు తల్లిపాలే శ్రేష్ఠం

*నర్మెట, ఆగస్టు2 ప్రభాతవార్త :*



పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేష్ఠమని ఆరునెలల వరకు డబ్బాపాలు తేనేనీరు అందించరాదని, తల్లిపాలే అందించాలని అంగన్వాడీ టీచర్లు తెలిపారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నర్మెటలో ఆయా కేంద్రాలలో శనివారం గర్భిణీలకు బాలింతలకు ఏర్పాటు చేసిన సమావేశంలో పలుసూచనలు చేశారు. తల్లిపాలతో శిశువులలో రోగనిరోధకశక్తితో పాటు పూర్తిస్థాయిలో ఎదుగుదల ఉంటుందని అన్నారు. దీనితో పాటు బాలామృతం 9నెలలు నిండిన అనంతరం పోషక విలువలు కలిగిన ఆహారపదార్థాలు తల్లిపాలు అందించాలని తెలిపారు. రెండు ఏళ్ల వరకు బిడ్డకు తల్లిపాలు క్రమం తప్పకుండా ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో రజిత కుమారి, స్వరూప రాణి, శోభ, విజయలక్ష్మీ, సుజాన, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, తల్లులు పాల్గొన్నారు.





## ఆసరా పింఛన్లలో కోతపై మండలవ్యాప్తంగా ఆవేదన - పోస్టుమాన్‌ల తీరుపై కఠిన చర్యలు తీసుకోవాలి

*గట్టుప్పల్, ప్రభాతవార్త ఆగస్టు 2:*



గట్టుప్పల్ మండలంలో ఆసరా పింఛన్ల పంపిణీలో నెలకొన్న అవకతవకలపై సిపిఎం పార్టీ తీవ్రంగా స్పందించింది. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం రూ.2016 చొప్పున అందించాల్సిన పింఛన్లను కేవలం రూ.2000 మాత్రమే ఇచ్చి, రూ.16 చొప్పున ఎగనామం పెడుతూ వస్తున్నట్లు పింఛనుదారులు ఆరోపిస్తున్నారు అని సిపిఎం నాయకులు అన్నారు. ఈ సమస్య కేవలం గట్టుప్పల్ గ్రామంలోనే కాకుండా, మండలంలోని అన్ని గ్రామాల్లో తలెత్తుతోంది. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, గీతకారులు తదితర పింఛనుదారులు తమ హక్కు మొత్తాన్ని పొందలేక తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిపిఎం నాయకులు మాట్లాడుతూ, "పింఛనుదారుల హక్కులను కాలరాసే విధంగా వ్యవహరించిన గ్రామ పోస్టుమాన్‌లపై తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం ఇచ్చే మొత్తం పింఛనుదారులకు పూర్తి స్థాయిలో అందాలి. ఎగనామాన్ని ఓ మోక్షంగా భావించొద్దు," అని స్పష్టం చేశారు."పింఛన్లు జీవనాధారంగా ఉండే వృద్ధులకు ఇలాంటి అన్యాయం చేయడం సిగ్గుచేటు" అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, ఇది ఒక గ్రామానికి మాత్రమే పరిమితం కాదు, మండలవ్యాప్తంగా ఇదే తంతు కొనసాగుతుండటంపై అధికారులు స్వీయ విజ్ఞతతో విచారణ చేపట్టి, బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, పింఛనుదారులు డిమాండ్ చేస్తున్నారు.

## మహిళలను గౌరవించాలి - ఎస్సై

*గట్టుప్పల్, ప్రభాతవార్త - ఆగస్ట్ 2:*

పని ప్రదేశాల్లో మహిళలను వేధించిన వారు కఠిన శిక్షలకు గురవుతారని గట్టుప్పల్ ఎస్ఐ ఎం. సంజీవరెడ్డి హెచ్చరించారు. మహిళల భద్రత అందరికీ బాధ్యతేనని, వారి గౌరవం మన సంస్కృతిలో భాగమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ – "ప్రతి మహిళ భద్రంగా, ఆత్మవిశ్వాసంతో పని చేసే హక్కు కలిగి ఉంది. ఉద్యోగ ప్రదేశాల్లో మహిళలకు భరోసా కల్పించాలి. మహిళా సాధికారత ఒక సమగ్ర సమాజ నిర్మాణానికి ఆధారం. వారు అన్ని రంగాల్లో సమానంగా పోటీ పడుతున్నారు, సమయం లెక్కచేయకుండా కుటుంబానికి, పిల్లలకు తల్లిగా తగిన విధంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు."వారు ఇంకా పేర్కొన్నారు – విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, బ్యాంకులు, మార్కెట్లు, ఫ్యాక్టరీలు, కూలీ ప్రదేశాలు ఇలా ఎక్కడైనా మహిళను వేధించినా చట్టపరమైన చర్యలు తప్పవు. మహిళలపై ఏదైనా వేధింపులు జరిగితే వెంటనే డయల్ 100 లేదా జిల్లా షీ టీమ్ నంబర్ 8712686056 కు సమాచారం ఇవ్వాలి."పోలీసు శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు.

## పీఎం కిసాన్ 20వ విడత నిధుల విడుదల చేసిన మోదీ

*మునుగోడు ఆగస్టు 02 ప్రభాత వార్త*



ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకంలోని 20వ విడత నిధులను ప్రధాని నరేంద్ర మోదీ శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా మండలంలోని పులిపలుపుల గ్రామ రైతు వేదిక వద్ద రైతులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని తిలకించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు నిధులను విడుదల చేస్తూ వ్యవసాయాభివృద్ధిపై తన ప్రాధాన్యతను మరోసారి రుజువు చేశారని ఈ పథకాన్ని అభినందిస్తూ రైతులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. నరసింహ, గ్రామ మాజీ ప్రజాప్రతినిధి ఎండి. రఫీక్ , ఎఫ్‌బిఓ డైరెక్టర్లు రాంబాబు, దాసరి రాములు, ఖమ్మంపాటి యాదయ్య, పాపయ్య, దోటి వెంకటేశ్వర్లు, సోమగోని సంతోష్, ముక్కాముల లక్ష్మమ్మ, యాదమ్మ తదితరులు హాజరయ్యారు.

## వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్.....!!



నకిరేకల్ ప్రభాతవార్త

మున్సిపాలిటీ 12 వ వార్డు కౌన్సిలర్ బానోతు వెంకన్న తండ్రి బానోతు దశరథ మరణిందం జరిగింది కావున మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ వారిని వారి కుటుంబసభ్యులనుపరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాజుల సుకన్య, కందాల బిక్షం రెడ్డి, కార్మిక కర్షక నాయకులు శిగ శ్రీను, గండమల్ల లక్షీ ్మనారాయణ, సోమయ్య టిఫిన్ సెంటర్ల, నిర్వాహకులు తదితరుల పాల్గొనడం జరిగింది.

## 14న కట్టంగూర్ లో బోనాలు

కట్టంగూర్, ఆగస్టు 2, ప్రభాతవార్త,



మండల కేంద్రమైన కట్టంగూర్ లో ఈనెల 14వ తేదీ గురువారం రోజున బోనాల పండుగను నిర్వహించనున్నట్లు కట్టంగూర్ గౌడ సంఘం అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంపెల్లి యాదయ్య గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని కోట మైసమ్మ గుడి వద్ద జరిగిన సమావేశంలో ఈ నెల 14న నిర్వహించేందుకు అందరూ కలిసి ఏకగ్రీవంగా తీర్మానించినట్లు వెల్లడించారు. కావున ప్రతి ఒక్కరు ఇటి విషయాన్ని గమనించి ఈనెల 14వ తేదీన జరిగే బోనాలకు తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా కొంపెల్లి యాదయ్య గౌడ్ సూచించారు.

## నిత్యారాధన వెండిపంచపాత్రలు మొక్కుబడిగా సమర్పణ



చిల్పూర్, ఆగస్టు 2 ప్రభాతవార్త :

త్రిపురారి కృష్ణమూర్తి, స్వరూపారాణి కుటుంబ సభ్యులు కాలేశ్వరం ముక్తేశ్వరస్వామి రిటైర్డ్ ప్రధానార్చకులు స్వామివారికి శనివారం సుమారుగా 770 గ్రాముల వెండీ రూ“92,338/ రూపాయల విలువగల నిత్యారాధన వెండిపంచపాత్రలు మొక్కుబడిగా సమర్పించుకుని ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో ఆలయనికి అందచేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ధర్మకర్త మండలి సభ్యులు, సూపరింటెండెంట్ వెంకయ్య, ముఖ్య అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ సౌమిత్రి శ్రీరంగాచార్యులు అర్చకులు కృష్ణమాచార్యులు మరియు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు రేషన్‌కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 2 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో పేద, బడుగు, బలహీనవర్గాలకు అందించే ఆహార భద్రత రేషన్ కార్డుల పంపిణీ అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేలా కొనసాగుతుందని టిపిసిసి మాజీ జాయింట్ సెక్రటరీ ఎండి. అజీజ్‌పాషా, మాజీ కౌన్సిలర్ అట్లూరి మంజుల హరిబాబులు అన్నారు. శనివారం పట్టణంలోని 19వ వా ర్డులో ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా మంజూరైన ఆహార భద్రత రేషన్‌కార్డుల పంపిణీ లబ్దిదారులకు అందించి అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఒక్కొక్క హామీని అమలు చేస్తూ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుందన్నారు. రేషన్ లబ్దిదారులకు ఏ రాష్ట్రం లో అందించన విధంగా సన్నబియ్యం రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక చొరవతో అందిస్తున్న విషయం గుర్తు చేశారు. అలాగే రైతులకు ఏకకాలం లో రూ.2 లక్షల రైతు రుణమాఫీ, కార్పొరేట్ స్థాయిలో ఆరోగ్యశ్రీ పథకం కింద అందిస్తున్న మొత్తాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు బిటి రోడ్లు మంజూరు చేయడంతోపాటు జూలై చివరిలో సాగర్ నీటిని సాగుకోసం విడుదల చేసిన రైతు సంక్షేమ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో జక్కుల మల్లయ్య, ముశం సత్యనారాయణ, సమ్మెట సుబ్బ రాజు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలన



చిట్యాల, ఆగస్టు 2, ప్రభాతవార్త

చిట్యాల మున్సిపాలిటీలో చేపట్టిన అమృత్ 2.0 లో భాగంగా చేపట్టిన ట్యాంకుల నిర్మాణ పనులను సిడిఎంఏ జాయింట్ డైరెక్టర్ జ్యోత్స్న పరిశీలించారు. శనివారం 100 రోజుల ప్రణాళికలో భాగంగా చిట్యాల మున్సిపాలిటీలో జరుగుతున్న కార్యక్రమాలను పర్యవేక్షి ంచారు. కార్యాలయంలో వంద రోజుల ప్రణాళిక అమలుపరచిన విధానాన్ని మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనును అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కంపోస్ట్ యార్డు, నర్సరీ, డీసీల్టేషన్ లను పరిశీలించి అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఫాతిమా, ఏఈ గౌతమ్ రాజ్, ఆర్ ఐ సుమన్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్, వార్డ్ ఆఫీసర్లు, సిబ్బంది తదితరులున్నారు.

## గీత కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి



. ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 2

అర్హులైన గీత కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని గౌడ సంఘం అధ్యక్షుడు గుండగోని జంగయ్య గౌడ్ కోరారు, శనివారం మండలంలోని నోముల గ్రామంలో రాయికుంట వద్ద ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఈత, ఖర్జూర మొక్కలు నాటారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు, ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ మల్లయ్య, ఎంపీడీవో జే. వెంకటేశ్వరరావు, ఏపీవో రమణయ్య, గ్రామ కార్యదర్శి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్లు వెంకన్న, రవి, గౌడ సంఘం నాయకులు రాచకొండ పాపులు, కొప్పు వెంకన్న, రాచకొండ హుస్సేన్, భూపతి నరసింహ, బాదిని యాదయ్య, యల్మకంటి జానయ్య, పిచ్చయ్య, బాధిని సత్తయ్య, లింగయ్య, రాచకొండ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## యువతకి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి



డిండి, ఆగష్టు 2, ప్రభాతవార్త,

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో యువతకి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం గోనకల్ గ్రామంలో అఖిల భారత యువజన సమాఖ్య జెండాను ఆవిష్కరించారు. అనంత ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంలో నిరుద్యోగులు ఎంతోమంది అప్లై చేసుకున్నారని, అయినప్పటికీ ఇప్పటివరకు రాజీవ్ యువ వికాసం లోన్లు ఇవ్వలేదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిరుద్యోగులకు లోన్లు కేటాయించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏ ఐ వై ఎఫ్ గోనకల్ గ్రామ నూతన కమిటీ అధ్యక్షులుగా నూనె భూపాల్, కార్యదర్శి కాంపల్లి శ్రీకాంత్, కోశాధికారి కర్ణాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఆర్కపల్లి మహేష్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి రాగం వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి కాంపల్లి లవన్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్ కుమార్, కాంపల్లి ప్రవీణ్, అరవింద్, రాజు, శంకర్, మందారి వెంకటయ్య పాల్గొన్నారు




## చిట్యాలవాసికి పిహెచ్ డి ప్రధానం



చిట్యాల, ఆగస్టు 2, ప్రభాతవార్త

చ్ఙిట్యాల వాసి ఉండ్రాతి దశరథకు ఉస్మానియా యూనివర్సిటీ పిహెచ్ డి ప్రధానం చేసింది. నిజామాబాద్ జిల్లా లోని మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతికశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న ఉండ్రాతి దశరథక ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జె. లక్ష్మన్ నాయక్ పర్యవేక్షణలో ఇన్వెస్ట్ గేషన్ ఆన్ ఎర్త్ మెటల్ అయాన్స్ సబ్స్టిట్యూషన్ ఎఫెక్ట్స్ ఆన్ ది స్ట్రక్చరల్, ఆర్టికల్, ఎలక్ట్రికల్, మాగ్నెటిక్ ఫోటోక్యాటలిటిక్ ఆక్టివిటి ప్రాపర్టీస్ ఆఫ్ జింక్ మెగ్నీషియమ్ స్పినల్ ఫెరైట్స్ అనే తంతుపై చేసిన పరిశోదనకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయము పిహెచ్ డి పట్టాను ప్రధానం చేసింది. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డుకు చెందిన ఉండ్రాతి యాదమ్మ, ఎల్లయ్య దంపతుల పెద్దకుమారుడు. ఈ సందర్భంగా దశరథ మాట్లాడుతూ తల్లితండ్రుల ప్రోత్సాహం ఎనలేనిదన్నారు. దశరథను కుటుంబ సభ్యులు, కళాశాల సిబ్బంది, మిత్రులు పలువురు అభినందనలు తెలిపారు.

## వార్త కథనానికి స్పందించని అధికారులు..

### 12 గంటలైనా తెరుచుకొని కేతేపల్లి పశువైద్యశాల.
### సమయపాలన పాటించని డాక్టర్ సిబ్బంది
### సమాచార హక్కు చట్టంలో కనిపించని
### పశు వైద్యశాల అధికారుల పేర్లు
### మందులు లేవని చిట్టీలు
### ప్రైవేటు మెడికల్ షాప్ కిరాస్తున్న వైనం..



ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 2

కేతేపల్లి మండల పరిధిలోని పశువైద్య అధికారి 2025 ఆగస్టు ఒకటి న 12 గంటలు అయినా తెరుచుకొని పశువైద్యశాల డాక్టరు సిబ్బంది కనిపించకపోవడంతో సమయపాలన పాటించడలేదని, సమాచార హక్కు చట్టం నోటీసు బోర్డులో గత మూడు సంవత్సరాలుగా అధికారుల పేర్లు కనిపించడం లేదు, పశువులకు వర్షా కాలంలో జరాలు వస్తుండడంతో డాక్టర్కు ఫోన్ చేద్దామంటే నెంబర్ లేక ఇబ్బంది పడుతున్న కేతేపల్లి ప్రజలు, పశువులకు రోగాలు వచ్చాయని హాస్పిటల్ వస్తే మందులు లేవని డాక్టర్ చిట్టి రాసి బయటకి పంపిస్తున్నాడు, ఇంటికొచ్చి పశువులకు వైద్యం చేసిన తర్వాత కూడా డబ్బులు వసూలు చేస్తున్నాడు, హాస్పటల్లో మందులు ఉన్నా కూడా లేవని ప్రైవేట్ మందులు రాస్తున్నాడు, నోటీసు బోర్డులో అధికారుల పేర్లు లేవని వార్త రిపోర్టర్ ప్రశ్నించగా నోటీస్ బోర్డ్ లో అధికారుల పేర్లుమేము రాయము మాకేం సంబంధం మేము ఎందుకు రాస్తాము అని మాకేం సంబంధం అని దురుసుగా ప్రవర్తించినాడు, మీరు ఇష్టం వచ్చినట్లు రాసుకోండి మీరు ఏం చేసుకుంటారో చేసుకోండని అని సమాధానం ఇచ్చినాడు, పశు వైద్యాధికారిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నోటీస్ బోర్డులో అధికారుల పేర్లు రాయాలని సమయపాలన పాటించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

*నల్గొండ టౌన్ ఆగస్టు 02, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవనంలో ఐద్వా జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం జిల్లా అధ్యక్షురాలు పోలెబోయిన వరలక్ష్మి ౣ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ.."రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మహిళకు నెలకు ..2500 చెల్లిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. కానీ ఇప్పటి వరకు అమలు కాలేదు. కళ్యాణలక్ష్మి ౣ ద్వారా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలని చెప్పిన హామీ కూడా మరిచిపోయారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి. విద్యా, వైద్యం ఉచితంగా అందించాలని అన్నారు. "రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోంది. ఇప్పుడు ప్రతి గ్రామానికి బెల్ట్‌షాప్ అనుమతించడం అనాలోచిత చర్య. మహిళలపై అఘాయిత్యాలు, హత్యలు, వేధింపులు పెరుగుతున్నాయి. చిన్నారులపై జరిగిన కేసుల్లో ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా విచారణ వేగవంతం చేయాలి. 3 నుంచి 6 నెలల్లోనే నిందితులకు శిక్షలు ఖరారు చేయాలి" అని

## 535 సర్వే నెంబర్లులో జరిగే సర్వేను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

*ఆడిశర్లపల్లి, 02 ఆగస్టు ప్రభాతవార్త:*



ఈ నెల నాలుగో తారీఖున పిఏపల్లి మండలంలోని రాంపురం, ఎర్రగుంట తండా, పీఏ పల్లి గ్రామాలకు సంబంధించిన 535లో భూములపై సర్వేను నిర్వహించడం జరుగుతుంది, రైతులందరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ జయశ్రీ ప్రకటనలో తెలిపారు, పి ఏ పల్లి గ్రామ రెవెన్యూ శివారులోని సర్వే నెంబర్ 535 కు సంబంధించి సర్వే చేయుటకు రాంపురం, ఎర్రగుంట తండా గ్రామపంచాయతీల లో ఈరోజు గ్రామసభలు రైతులతో నిర్వహించినట్లు ఆమె తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తేది 04.08.2025, సోమవారం నుండి సర్వే నెంబర్ 535 లో సర్వే చేయుట జరుగుతున్నదని, ఇట్టి సర్వే నెంబర్ లో సేద్యం చేస్తున్న రైతులందరూ ఇట్టి సర్వేలో పాల్గొని చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె కోరారు, రైతులందరూ భూమి దగ్గరకు సర్వేయర్ వచ్చినప్పుడు మీ దగ్గర ఉన్న ఆధారాలను సమర్పించాలని తెలియచేశారు....ఇట్టి గ్రామసభ కు నాయబ్ తహసీల్దార్ శివశంకర్ ,మాజీ ఎంపీపీ తేరా సత్యనారాయణ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య ,మాజీ సర్పంచ్ శివాజీ,గ్రామపెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## బిడ్డకు.. తల్లిపాలను మించిన దివ్య ఔషధం మరొకటి లేదు

*నల్గొండ రూరల్ ఆగస్టు 02, ప్రభాతవార్త:*



తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలని పుట్టిన గంటలోపు ముర్రుపాలు తాగించడం వలన బిడ్డలో రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడీ టీచర్ బొల్లెద్దు పూలమ్మ అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్స వాల్లో భాగంగా శనివారం నల్గొండ మండలంలోని ఖాజీ రామారం గ్రామం అంగన్వాడి కేంద్రంలో "తల్లిపాల వారోత్స వాలు "ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బిడ్డకు ఆరు నెలలు వయస్సు పూర్తయ్యేంతవరకు కూడా కేవలం తల్లిపాలన మాత్రమే తాగించాలని దాని వలన బిడ్డకు మరియు తల్లికి ఆరోగ్యపరంగా కలిగే లాభాలను ఆమె గర్భిణీ బాలింతలకు వివరించారు. బిడ్డ కడుపులో ఉండగా తల్లి ఆకుకూరలు కూరగాయలు ఎక్కువగా తింటే తల్లి ఆరోగ్యంతో ఉండటంతో పాటు కడుపులోని బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటారని ఆమె అన్నారు.ప్రతి తల్లి కూడా తన బిడ్డకు ఆరు నెలల వయసు వచ్చేంతవరకు కేవలం తల్లి పాలను మాత్రమే తాగించాలని ఆ విధంగా తాగిస్తే బిడ్డ ఆరోగ్యంగా ఉండే పాటు తల్లి బిడ్డల మధ్య కూడా ఆప్యాయత అనురాగాలు మమతా అనుబంధాలు పెరుగుతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ అంజయ్య, ఏఎన్ఎం అండాలు, ఆశా వర్కర్ పెరిక కవిత, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రైం పాఠశాలలో స్కూల్ కౌన్సిల్ ఎలక్షన్స్

*హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 2:*



హాలియా మున్సిపాలిటీ లోని ట్రైం పాఠశాలలో స్కూల్ కౌన్సిల్ ఎలక్షన్స్ శనివారం నిర్వహించారు. ఎలక్షన్స్ లో హెడ్ బాయ్ ,హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్ విభాగాలలో ఎలక్షన్స్ నిర్వహించారు. విద్యార్థుల కు ఓటింగ్ విధానం పై అవగాహన, ప్రభుత్వం ఏర్పడే విధి విధానాలు విద్యార్థులకు ఇప్పటినుండే అవగాహన వచ్చేలా ఈ ఎలక్షన్స్ నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ మంద నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధాన ఎన్నికల అధికారులుగా పాఠశాల డైరెక్టర్ మంద నరేందర్ రెడ్డి, ఎలక్షన్ కమిషనర్ గా పాఠశాల ప్రిన్సిపల్ వర్ష, రిటర్నింగ్ అధికారిగా ఊర విజయ్ కుమార్, జిల్లా ఎన్నికల అధికారిగా వర్కాల శ్రీధర్ రెడ్డి, ప్రిసైడింగ్ అధికారిగా శి. రమేష్ రెడ్డి, ఎలక్షన్ అబ్జర్వర్లు గా లి.సైదులు, బి.శ్రీ వాణి, టీ.కార్తీక్ ,బి. భార్గవి,శై. ఆస్మా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా, ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలి

*ఏడిఏ హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 2:*

యూరియా, ఇతర ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని ఏడిఏ సరిత తెలిపారు. శనివారం అనుముల మండలం కొత్తపల్లి రైతు వేదికలో హాలియా వ్యవసాయ డివిజన్ లోని ఆరు మండలాల ఎరువుల డీలర్లకు డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీలర్లు వారి యొక్క ఎరువులు, పురుగుమందులు, విత్తనముల వ్యాపారంలో పాటించవలసిన నియమ నిబంధనల గురించి డీలర్లకు తెలియజేశారు. ఈపాస్ పద్ధతిలో మాత్రమే అమ్మకాలను జరపాలని, ఎరువులతో పాటు ఇతర ప్రోడక్ట లను రైతులకు బలవంతంగా ఇవ్వకూడదన్నారు. స్టాక్ ఉండి కూడా లేదని రైతులకు చెప్పకూడదని తెలియజేశారు. డీలర్ ప్రతి రైతుకు బిల్లులను ఇవ్వాలని, ఎమ్మార్పీ రేట్లు కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు చేయవద్దన్నారు. నియమ నిబంధనలు పాటించని డీలర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆరు మండలాల వ్యవసాయ అధికారులు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణి

*తిరుమలగిరి (సాగర్) ఆగస్టు 03:*



శనివారం మండల కేంద్రంలో శ్రీనివాస ఫంక్షన్ హాల్ నందు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమనికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొనికాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యుడు కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను 100!! నెరవేరుస్తుందని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ప్రభుత్వమని ఆయన అన్నారు మండలంలో గతంలో ఉన్న 12వేల రేషన్ కార్డులకు అదనంగా కొత్తగా 1557 రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు తెలిపారు. నూతనంగా మండలం ఏర్పాటు జరిగినప్పటికీ నేటి వరకు ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాలలోనే కార్యకలాపాలు జరుపుతున్నాయని ,దీనికోసం స్థానిక మార్కెట్ యార్డులో కొంత భూమిని ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు కోసం మంజూరు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు విజ్ఞప్తి చేశామని, త్వరలోనే ఈ అంశంపై స్పష్టత వస్తుందని తెలిపారు . నూతనంగా ఏర్పాటు చేసిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు సిసి రోడ్డు ఏర్పాటు , మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల మరమ్మత్తులకు 12 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎల్లాపురం ,సుంకిశాల తునికి నూతల, తిమ్మాయపాలెం గ్రామాలలోని భూ సమస్యలపై త్వరలోనే పరిష్కారం చూపనున్నామని త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే నియోజకవర్గంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి 4000 ఎకరాల అసైన్డ్ భూములపై స్పష్టమైన ప్రకటన ఇప్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జె శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ స్పెషల్ ఆఫీసర్ సతీష్ తహసిల్దార్ అనిల్ కుమార్జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్ దేవస్థాన కమిటీ చైర్మన్ నాగిరెడ్డినాయక్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ సెక్రెటరీ గడ్డం సాగర్ రెడ్డి సాగం రాఘవరెడ్డి ఆంగోతు పాండు లాలునాయక్ బాలు నాయక్ సరిరామ్ నాయక్ అనుముల అంజి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్క రించడంలో ప్రభుత్వం విఫలం

*పెద్దవూర ఆగస్టు 2 ప్రభాతవార్త*



ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జటావత్ రవి నాయక్ ఎంపీపీ సలహాదారుడు చెన్ను సుందర్ రెడ్డి అన్నారు. శనివారం. పెద్దవూర మండలం. నాయన వా నీ కుంట గ్రామపంచాయతీ. బీ ఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో. మండల పార్టీ అధ్యక్షులు జటావత్ రవి నాయక్., ఎంపీపీ సలహాదారుడు. చెన్ను సుందర్ రెడ్డి, అధికార ప్రతినిధి. పొదిల శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు, తుంగతుర్తి మాజీ సర్పంచ్. మెండే సైదులు యాదవ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రవి నాయక్ మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి చౌకబార్ మాటలతో కాలం వెళ్ళదీస్తున్నారు తప్ప. ప్రజా సమస్యలు పరిష్కరించడం లేదని., ఇస్తానన్న హామీలు ఏ ఇవ్వకుండా. కల్లబొల్లి మాటలు మాయమాటలతో కాలం గడుపుతున్నాడు. కనీసం రైతులకు న్యాయమైన కరెంటు ఇవ్వడంలో విఫలమయ్యారన్నారు. స్థానిక సంస్థల ఎలక్షన్లు పెట్టకుండా కాలయాపన చేస్తూ. గ్రామీణ ప్రాంతంలో కనీస సౌకర్యాలు కూడా కరువైయన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి పరిపాలనలో కనీసం వీధిలైట్లు, మంచినీరు ఇవ్వలేని దుస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నదన్నారు. వెంటనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.

## బిగ్ బాస్9 షో లో అవకాశం కల్పించాలని పాదయాత్ర

*పెద్దవూర, ప్రభాతవార్త:*

బిగ్ బాస్ ప్రోగ్రాం లో అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లాలోని తాళ్ల పల్లి కి చెందిన శివమణి చేస్తున్న పాదయాత్ర పెద్దవూరకు చేరుకున్నారు. అందులో భాగంగా శుక్రవారం పెద్దవూరలో విలేకరులతో మాట్లాడుతూ రాబోయే బిగ్ బాస్ 9 షోలో సామాన్యులకు అవకాశం కల్పిస్తానని హీరో అక్కినేని నాగార్జున తెలపడంతో సామాన్య రైతు కుటుంబానికి చెందిన శివమణి తను షోలో పాల్గొనడానికి అవకాశం కల్పించాలని కోరుతూ తాళ్లపల్లి నుండి హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియో వరకు పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు పాదయాత్రలో భాగంగా పెద్దవూర మండల ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు పద్మాలయ స్టూడియో బొడ్డు వెంకట్ టిఫిన్, భోజన వసతి కల్పించడం పట్ల శివమణి బొడ్డు వెంకట్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## యువత అప్రమత్తంగా ఉండాలి



నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 2

సమాజంలో నెలకొన్న సామాజిక అపరాధాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని ,వాటి బారిన పడకుండా తమను తాము కాపాడుకుంటూనే తోటి వారిని కూడా కాపాడడానికి ప్రయత్నించాలని నార్కట్‌పల్లి ఎస్సై డి.క్రాంతి కుమార్ విద్యార్థులకు సూచించారు.శనివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన మరియు మానవ అక్రమ రవాణా వ్యతిరేక (యాంటీ డ్రగ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ )కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలాజీ, ముఖ్య అతిథి ఎస్సై క్రాంతి కుమార్, మాజీ ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ గారు, ప్రభాకర్ గారు, జర్నలిస్ట్ కృష్ణ, కళాశాల సిబ్బంది సాంబయ్య, నడింపల్లి వెంకటేశ్వర్లు, శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చిన నాయకులు



నార్కట్‌పల్లి, ప్రభాతవార్త ఆగస్టు 02

నకిరేకల్ శాసన సభ్యులువేముల వీరేశం పుష్ప దంపతుల పెళ్లిరోజు సందర్భంగా నిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులకు 100 మందికి నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు బోడ శంకర్ మట్లాడుతూ నార్కెట్‌పల్లి లో గత 338 రోజులుగా మనం స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న ప్రతిరోజూ ఉచిత భోజనం కార్యక్రమం చాలా గొప్పది అని నమ్ముతున్నాను,అందుకే తమ ప్రియతమ నాయకుని పెళ్ళిరోజున ఇంత మంది నిరుపేదల ఆకలి తీర్చినందుకు సంతోషిస్తున్నానని అన్నారు.సంస్థకీ దాతలు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బోడ శంకర్ ,ఇడుకుళ్ళ సంపత్, లింగాల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హక్కులకై పోరాడుదాం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు2



ఈనెల రెండవ తారీకు నుండి 18 వ తారీకు వరకు కొనసాగుతున్న అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర లో భాగంగా శనివారం మండలంలోని ఔరవాణి గ్రామంలో అమరుల యాదిలో యాత్ర అమరజీవి బైరు మల్లయ్య విగ్రహం వద్ద నుండి ప్రారంభం చేయడం జరిగినది. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామునుగుండ్ల అచ్చాలు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గీత కార్మికులు తమ హక్కుల కోసం పోరాడి అమరులైన వారిని గుర్తు చేసుకుంటూ గీతా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు ఈనెల 2 నుండి మొదలుకొని సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఆగస్టు 18 వరకు ముగింపు చేస్తామన్నారు. ఈ యాత్రలో గీత కార్మికులు శ్రేయోభిలాషులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంల లో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న ,సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, కల్లూరి కంట్ల మహేశ్వర్ గౌడ్,ఉప్పల గోపాలు,గుడుగుంట్ల బుచ్చి రాములు,బైరు మల్లయ్య కుమారులు భాస్కర్,నరేందర్,రవి, జిల్లా చేతివృత్తుల నాయకుడు చెరుకు పెద్దలు, ఎస్సార్ వెంకటేశ్వర్లు ,మామిడి హనుమంతు, ఔరవాణి సొసైటీ అధ్యక్షులు నరసింహ వెంకటేశం లక్ష్మయ్య పాల్గొన్నారు.

## మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలి



నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 2

నేటి తరం విద్యార్థులు విద్యయొక్క ప్రముఖ్యతను తెలుసుకుని మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో అందరు మెచ్చే విజ్ఞానవంతులు కావాలని విద్యార్థులకు సూచించారు నాగశ్రీ ప్రథమ చికిత్సా కేంద్రం నిర్వాహకులు పాల్వాయి భాస్కర్‌రావు.పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన రు.5500/- విలువ గల లేటెస్ట్ టైప్ బ్లాక్ బోర్డును నాగశ్రీ ప్రథమ చికిత్సా కేంద్రం ద్వారా సేవా ధృఖుక్పథంతో అందించిన సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాలువాయి భాస్కరరావు డాక్టర్ ను సన్మానించి,హైస్కూలు ప్రగతిని వివరించారు. ఈ విద్యా సంవత్సరం పాఠశాల విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగదానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, సహ ఉపాధ్యాయులందరికి ఆయన అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ బాగా చదివి స్వామి వివేకానంద ,అంబేద్కర్,అబ్దుల్ కలాం లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని విజ్ఞాన వంతులుగా తయారు కావాలని సూచించారు.కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఆదిమళ్ల రాజు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎఫ్‌టిఎల్ పరిధిని పరిశీలించిన అధికారులు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 2

మండల కేంద్రంలోని నార్కట్‌పల్లి పెద్ద చెరువు యొక్క ఎఫ్‌టిఎల్ ప్రాంతాన్ని ఆర్‌డిఓ వై.అశోక్ రెడ్డి రెవెన్యూ అధికారులు సిబ్బందితో కలిసి సందర్శించి దాని పరిధిని పరిశీలించి స్త్రీకరించారు.ఎటువంటి ఆక్రమణలకు తావులేకుండా చూడాలని రెవెన్యూ అధికారులకు సూచించారు.కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ తరుణ్,సర్వేయర్ శ్రీనివాస్, పిచ్చయ్య ఇరిగేషన్ డీఈ,ఏఈ రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా పట్టాభి రాముని కళ్యాణం



నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 2

మాండ్ర, కక్కిరేణి ,చిన్న తమ్మలగూడెం శివార్లలో నెలవై ఉన్న అనంత సర్గగిరి పట్టాభి శ్రీ సీతా రాముల మాస కళ్యాణం ఆలయ వ్యవస్థాప అధ్యక్షులు ఉండ్ర లింగారెడ్డి భాగ్యమ్మ,నరేందర్ రెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు ఉత్తరపల్లి మణికంఠ వార్యులు, పౌరోహితులు ఉత్తరపల్లి నరసింహాచార్యుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. వేదమంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు కళ్యాణ ఘట్టాలను వివరిస్తూ కళ్యాణోత్సవం ఆసాంతం భక్తి పారవశ్యంతో నిర్వహించారు.కార్యక్రమంలో గుజ్జు నర్సింహ్మా, యాట వెంకన్న ,యాళ్ల రాంరెడ్డి, మాండ్ర కక్కిరేణి చిన్న తుమ్మల గూడెం తిరుమలగిరి నెమ్మాని నార్కట్ పల్లి గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందించారు.

## పేదలకు రేషన్‌కార్డుల పంపిణీ నిరంతరం కొనసాగుతుంది



హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 2 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో పేద, బడుగు, బలహీనవర్గాలకు అందించే ఆహార భద్రత రేషన్ కార్డుల పంపిణీ అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేలా కొనసాగుతుందని టిపిసిసి మాజీ జాయింట్ సెక్రటరీ ఎండి.అజీజ్‌పాషా, మాజీ కౌన్సిలర్ అట్లూరి మంజుల హరిబాబులు అన్నారు. శనివారం పట్టణంలోని 19వ వా ర్డులో ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా మంజూరైన ఆహార భద్రత రేషన్‌కార్డుల పంపిణీ లబ్దిదారులకు అందించి అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఒక్కొక్క హామీని అమలు చేస్తూ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుందన్నారు.రేషన్ లబ్దిదారులకు ఏ రాష్ట్రం లో అందించని విధంగా సన్నబియ్యం రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక చొరవతో అందిస్తున్న విషయం గుర్తు చేశారు. అలాగే రైతులకు ఏకకాలం లో రూ.2 లక్షల రైతు రుణమాఫీ, కార్పొరేట్ స్థాయిలో ఆరోగ్యశ్రీ పథకం కింద అందిస్తున్న మొత్తాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు బిటి రోడ్లు మంజూరు చేయడంతోపాటు జూలై చివరిలో సాగర్ నీటిని సాగుకోసం విడుదల చేసిన రైతు సంక్షేమ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జక్కుల మల్లయ్య,ముశం సత్యనారాయణ,సమ్మెట సుబ్బ రాజు,బెల్లంకొండ వెంకటనారాయణ,బొడ్డు గోవిందరావు,కోల మట్టయ్య,చిన్నం శ్రీనివాస్,గంజి శివ,ఎస్.కె.ముస్తాఫా,రామ్మూర్తి, ఎస్.కె.మొయిన్,స్థానిక వా ర్డు లబ్దిదారులు లక్కం వసంత,భవ్యశ్రీ, రహమత్‌బేగం,అనిత,ఈశ్వరి,వెంకటనర్స మ్మ,లింగమ్మ,పద్మ,కరీమా,యశోద,గీత,శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాచౌక్‌లో ఆక్రమణల అడ్డాగా మారిన రహదారి



హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 2 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని మిర్యాలగూడ, కోదాడతోపాటు ఇతర ప్రాంతాలకు వెళ్లే చౌరస్తా అయిన ఇందిరాచౌక్ ప్రాంతం పూర్తిగా కబ్జాలమయంగా మా రుతుంది. దీంతో వచ్చీ పోయే వాహనాలకు రహదారి ఇరుకుగా మారడటంతో నిత్యం ఇక్కడ ట్రాఫిక్ అంతరాయం ఏర్పడటం నిత్యకృత్యంగా మారింది. ఈ ప్రాంతంలో మూడు వైపులు ఉన్న షాపుల యజమానులు రహదారిని ఆక్రమించి తమ వ్యాపారాలు మూడు పువ్వులు, ఆరు కాయలుగా నిర్వహించు కుంటూ భారీ వాహనాలకు, వాహనదారులకు, నడిచి వచ్చీ పోయే ప్రజలకు ఇబ్బందులపాలు చేస్తున్నారు. ఫుట్‌పాత్‌లు ఆక్రమించి ఇంకా 5 అడుగుల వ రకు ముందుకు వచ్చి వ్యాపారాలు నిర్వహిస్తున్నా వారిని నియంత్రించే అధికారులు మొద్దునిద్ర పోవడం పట్ల సర్వత్రా నిరసన వ్యక్తమవుతుంది. ముఖ్య ంగా మున్సిపల్, పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక ఉమ్మడి కార్యాచరణతో ఆక్రమణదారులపై చర్యలు తీసుకొని ట్రాఫిక్ ఇబ్బందు లు తొలిగించడంతోపాటు ఇక్కడ గతంలో మాదిరిగా ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను ప్రత్యేకంగా నియమించి ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని స్థానికులు, మేధావులు, వాహనదారులు కోరుతున్నారు.

## కలెక్టర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రంజిత్‌రెడ్డి

చిల్పూర్, ఆగస్టు 2 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శనివారం జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషాను మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛంఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పొలెపల్లి రంజిత్ రెడ్డి, నామాల మల్లేష్, పసుల వెంకటేష్, నామాలరవి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకందని సంక్షేమ పథకాలు

త్రిపురారం. ప్రభాతవార్త:

6 గ్యారంటీలలో ప్రధానమైన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన వారికి అందని ద్రాక్ష మిగిలిందని, అవి కేవలం అధికార పార్టీ వారికే దక్కుతున్నాయని బారాస మండల అడహాక్ కమిటీ అధ్యక్షులు పామోజు వెంకటాచారి అన్నారు. బారాస ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాసంధార్షణలు భాగంగా శనివారం మండలంలోని దుగ్గేపల్లి గ్రామంలో పర్యటించారు. బారాస మాజీ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వే పేరుతో చేపట్టిన సర్వేలో అర్హత గల చాలామంది పూరి గుడిసెల్లో ఉంటున్నట్లు అధికారులు నిర్ధారించిన ఇండ్ల కేటాయింపులో వారికి ప్రాధాన్యత దక్కలేదన్నారు. అదేవిధంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, చేయూత పెన్షన్లు, రైతు భరోసా, రైతు రుణమాఫీ పథకాలు అర్హులైన వారికి అందకపోవడంతో వారు తీవ్ర ఆవేదన చెందుతున్నార న్నారు. వారి సమస్యల పరిష్కారం కొరకు వారి



భాగస్వామ్యంతోనే ప్రజా ఉద్యమాలు చేపట్టి ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ క్యాడర్ సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారం కొరకు పనిచేసే ప్రజా సంబంధాలు గల తమ పార్టీవారిని ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కామర్ల జానయ్య, అనుముల శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బై రం కృష్ణ, దస్తగిరి, ఉపేందర్ రెడ్డి, సైదులు తదితరులు ఉన్నారు.

## మారుతున్న సాంకేతికతను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ. ఆగస్టు 2 ప్రభాతవార్త

ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలాంటే మాతృభాషతోపాటు ఆంగ్ల భాషపై పట్టు సాధించడం ఎంతో అవసరమని ఎన్ ఆర్ ఐ సామాజిక సేవకులు చెరుపల్లి శ్రీనివాస్, చెరుపల్లి అశ్విన్ లు అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలకు మూడు కంప్యూటర్ల తో పాటు క్రీడా సామాగ్రిని బహుకరించి మాట్లాడారు. ప్రస్తుత డిజిటలైజేషన్ ప్రపంచంలో రాణించాలంటే ఆంగ్ల భాషలో పట్టు సాధించాలని. దానివల్ల ఎంతటి కష్టసాధ్యమైన లక్ష్యాన్ని సైతం సులభంగా చేరుకోవచ్చు అన్నారు. మాట్లాడటం ద్వారా నే బాష పై పట్టువస్తుందని, తరచూ ఇంగ్లీషులో మాట్లాడడం అలవాటు చేసుకోవాలన్నారు. ఒత్తిడి లేని



స్వేచ్ఛాయుతమైన బోధనలతో విద్యార్థుల్లో మార్పు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యామిని వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ చెన్నూరు రవికుమార్, రాములు, నాగమణి, స్వాతి, మానస, భవాని, రేణుక, జయశ్రీ, శ్రావణి, నాగలక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయోగ విద్య ద్వారా సత్ఫలితాలు



త్రిపురారం.ప్రభాతవార్త:

సమగ్ర శిక్ష ద్వారా వచ్చిన ప్రయోగశాలను ఉపాధ్యాయుల సందర్శించే విద్యార్థులకు ప్రయోగాలతో కూడిన విద్యను అందిస్తే సత్ఫలితాలు వస్తాయని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. మండల కేంద్రంతో పాటు పెద్దదేవులపల్లి, చెన్నాయి పాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో శని వారం త్రిపురారం,మాడుగుల పల్లి, నిడమనూరు మండలాలకు చెందిన ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ,ఆదర్శ పాఠశాల లకు చెందిన గణిత,సాంఘిక శాస్త్రం భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు ఆయా సబ్జెక్టుల విషయ పరిజ్ఞాన పరిశీలన, మెలుకువల గురించి నిర్వహించిన ప్రాథమికో న్నత స్థాయి స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయా సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయుల విద్యార్థులకు బోధించే భోదనాం శాల పునఃశ్చరణ, బోధనోపకరణముల ద్వారా ఐ ఎస్ బి ప్యానల్ ద్వారా విద్యార్థులకు డిజిటల్ విద్య అందిస్తే విద్యార్థులు ఎప్పటికి మర్చిపోకుండా ఉంటారన్నారు. లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం, ఐఎఫ్పి ప్యానెల్, బే స్ లైన్ టెస్ట్ ద్వారా విద్యార్థుల స్థాయిని పునః సమీక్షి ంచుకొని వాటిక నుగుణంగా ఉపాధ్యాయులు తరగతికి హాజరయ్యేటప్పుడు బోధనోపకరములు, టీచింగ్ డైరీ తో హాజరై ప్రయోగాత్మకంగాబోధించి లెర్నింగ్ అవుట్ కమ్స్ సాధించే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి, చల్లా రవికుమార్ యాదవ్ తదితరులున్నారు.

## అంగన్వాడీలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

పెన్ పహాడ్, ఆగస్టు 02, ప్రభాతవార్త:

పెన్ పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అన్నారం బ్రిడ్జ్ అంగన్వాడీలో శనివారం తల్లిపాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్బంగా మండల వైద్యాధికారి రాజేష్ మాట్లాడుతూ తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ బిడ్డ పుట్టిన గంటలో ఇచ్చే పాలను ముర్రుపాలని, ఈ పాలను బిడ్డకు మొదటి టీకా గా అభివర్ణిస్తారని, వీటి ద్వారా బిడ్డకు అధిక రోగ నిరోధక శక్తి అందజేయబడుతుందని తెలియజేశారు. ఒక తల్లికి మాతృత్వం అనేది బిడ్డకు పాలు ఇవ్వడంలోనే ఉన్నదని,ఇటువంటి తల్లిపాలను ఎటువంటి అపోహలకు తావు లేకుండా బిడ్డలకు తప్పకుండా అందించాలని అవి బిడ్డ ముందు భవిష్యత్తుకు ఎంతో ఆవశ్యకమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిహెచ్సి హెచ్ఎస్ వెంకయ్య, హెచ్.వి పూలమ్మ, ఎం పి హెచ్ ఎ వెంకటరమణ, మధు, సుభద్ర, లక్ష్ మ్మమ్మ, హాస్పిటల్స్ స్టాఫ్ నర్స్ లు మరియు అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఓబిసి మోర్చా ధర్నాకు తరలివెళ్లిన బిజెపి నాయకులు

మిర్యాలగూడ, అగస్టు 2 ప్రభాతవార్త



బిసి డిక్లరేషన్ అమలు కోరుతూ బిజెపి ఓబిసి మోర్చా అధ్వర్యంలో హైద్రాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద శనివారం ఏర్పాటు చేసిన సభకు మిర్యాలగూడ ఓబిసి మోర్చా నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనం మదన్‌మోహన్‌మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి సభలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేరకు తక్షణమే బిసి డిక్లరేషన్‌అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిసిలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ రాబోయేరాబోయే ఎన్నికల్లో బిసిలంతా కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చాపట్టణ అధ్యక్షులు బొట్టు సోములు, ఎం.కృష్ణంరాజుయాదవ్, డి.రాజశేఖర్, ధైద రవి, బంటు శ్రీను, శేఖర్ తదితరులుపాల్గొన్నారు.




## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనల చేసిన ఎమ్మెల్యే

భువనగిరి రూరల్ ఆగస్టు 2 ప్రభాతవార్త



:భువనగిరి మండలంలోని పలు గ్రామాలలో శనివారం స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో హెచ్ఎండిఏ ద్వారా మంజూరైన నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా అనాజిపురం గ్రామంలోని శ్రీ ఓలేశ్వరం స్వయంభు లక్షీ ్మ నరసింహా స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో హెచ్ఎండిఏ నిధుల ద్వారా మంజూరైన 40 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం హెచ్ఎండిఏ నిధులతో రెడ్డి నాయక్ తండాలో 23 లక్షలతో, పచ్చర్ల బోర్డు తండాలో 22 లక్షలతో, బొల్లెపల్లి లో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ప్రజా నాయకుడు రావి నారాయణరెడ్డి విగ్రహా నిర్మాణానికి శంకుస్థాపన, హెచ్ఎండిఏ ద్వారా మంజూరైన 60 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనలో పేద ప్రజల సంక్షేమమే లక్ష ్యంగా హెచ్ఎండిఏ నిధుల ద్వారా గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రజలందరూ గ్రామాలలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమాలలో మాజీ సర్పంచులు, మాజీఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## సామాజిక చైతన్యం లో డివైఎఫ్ఐ ముందుంటుంది

మాడుగులపల్లి, ఆగస్టు 02ప్రభాతవార్త




గంజాయి,డ్రగ్స్ ని,అరికట్టాలని సోషల్ మీడియా బెట్టింగ్ వ్యాపాలను నిషేధించాలని డిమాండ్ చేస్తూ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గత పది రోజుల క్రితం జులై 24న జిల్లాలో యువ చైతన్య సైకిల్ యాత్రను చేపట్టి,నకిరేకల్ మీదుగా ప్రారంభమైన యాత్ర 25 మండలాలు, 6 మున్సిపాలిటీలు, 450 కిలోమీటర్లు,సైకిల్ యాత్ర చేపట్టి ఊరువాడ తిరుగుతూ గ్రామాలలో,పాఠశాలలో విద్యార్థుల కు అవగాహన నిర్వహిస్తూ చైతన్య పరిచిన మాడుగులపల్లి మండలానికి చెందిన డి వై ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు పతాని శ్రీను ని, అభినందించిందిన మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగా రెడ్డి.కార్యక్రమం లో డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్, పుల్లెంల శ్రీకర్ మొదలగువారున్నారు.

# వైభవంగా సుదర్శన హోమం, పల్లకీ సేవలు

మేళ్లచెరువు, ఆగష్టు 2, ప్రభాతవార్త: స్థానిక శ్రీగోదాభూనీళ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసి యున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్ లో వేంచేసియున్న శ్రీకోదండరామాలయంలో శ్రావణ శనివారం శ్రావణ మాసోత్సవాలలో భాగంగా సుదర్శనహోమములు, పల్లకీ సేవలు, అభిషేకములు, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, మంగళహారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడి సేవలు, పల్లకీ సేవలు, విశేషఅర్చనలు, ప్రత్యేకఆరాధనలు, పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమా చార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్‌శేషు, స్వర్ణయాజివెంకటనారాయణ, వామదేవశివాచార్య, మారేపల్లిపవన్‌కుమారాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.








## ట్రేడ్ లైసెన్స్‌లపై అవగాహన

నేరేడుచర్ల, ఆగస్టు 2, ప్రభాతవార్త :




నేరేడుచర్ల మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 62వ రోజు శనివారం స్థానిక వ్యాపార సముదాయాలను గుర్తించి ట్రేడ్‌లైసెన్స్ పై మున్సిపల్‌సిబ్బంది అవగాహన కల్పించారు. పురపాలక 14వ వార్డులోని పోలీస్‌స్టేషన్ వెనుక భాగాన చింతబండ లో తడిచెత్త, పొడిచెత్త తో ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి అవగాహన కల్పించారు. డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజల లో చైతన్యం కల్పించి. పిచ్చి మొక్కలు తొలగించారు. నిరుపేద మహిళలను గుర్తించి సమభావన సంఘాలు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్‌పి లు సర్వే నిర్వహించి నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఓ జి.శ్రీనివాసరావు, కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్‌పిలు, సమభావన సభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలలో లయన్స్ క్లబ్ ముందంజ

నేరేడుచర్ల, ఆగస్టు 2, ప్రభాతవార్త:



సేవా కార్యక్రమాలలో లయన్స్‌క్లబ్ ముందంజలో ఉంటుందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి అన్నారు. శనివారం నేరేడుచర్లలో లయన్స్ క్లబ్ 2025-26 సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ సేవలతో ఆత్మసంతృప్తి లభిస్తుందని, సేవ చేసేందుకు లయన్స్ క్లబ్ చక్కని వేదిక అన్నారు. చార్టెడ్ ప్రెసిడెంట్, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ కొణతం సీతారాంరెడ్డి కి సభ్యత్వం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి షేక్ యూసుఫ్, సభ్యులు చిలకరాజు శ్రీను, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వరరావు, బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కందిబండతోపాటు 4 గ్రామాలలో గ్రామసభలు

మేళ్లచెరువు, ఆగష్టు 2, ప్రభాతవార్త:



మండలంలోని కందిబండ, రామాపురం, యతిరాజపురంతండా, వెల్లటూరు గ్రామాలలో శనివారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో 2024-25 కాలంలో చేసిన పనులపై సోషల్ ఆడిట్ సామాజిక తనిఖీ బృందం ఆధ్వర్యంలో గ్రామసభలు జరిగాయి. కందిబండలో జరిగిన ఉపాధి హామీ పనులు రూ.49 లక్షల 25 వేలు, రామాపురంలో రూ.30 లక్షల 63 వేలు, యతిరాజపురంతండా రూ.22 లక్షల 80 వేలు, వెల్లటూరులో రూ. 1 లక్ష 38 వేలు ఉపాధి హామీ పనులను ప్రజలకు వివరించారు. ఈ సభలలో ఏపివో కన్నెకంటి శైలజ, ఈసి అల్లుబెల్లి సందీప్‌రెడ్డి, ఎస్‌ఆర్‌పి కోలపాక సురేంద్రబాబు, కార్యదర్శులు షేక్ రషీద్, దొంతగాని శ్యాంకుమార్, గోరుగంటి దీప్తి, కొత్త ఉపేందర్, డీఆర్‌పిలు తిరపతయ్య, నీరజ, అఖిల్, తేజశ్రీ, శ్రీలత, వీరలక్ష్మి, వంశీ, కృష్ణవేణి, అశ్విని, అరుణ, లకావత్ సైదావతి, వెంకటేశ్వరరావు, మాధవితోపాటు ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ పంచాయితీల సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

గరిడేపల్లి, ఆగస్ట్ 2, ప్రభాతవార్త :




విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కష్టపడి చదివి తన భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని మోటివేషన్ స్పీకర్స్ వీరవల్లి శ్రీలత, సరికొప్పుల నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని రాయినిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేరేడుచర్ల లైన్స్ క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి ఆధ్వర్యంలో యువ వికాస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి మంచి లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. జీవితంలో ఒక లక్ష్యం పెట్టుకుని విద్యార్థులు ముందుకు సాగాలని, ఈ క్రమంలో ఎటువంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా పట్టుదలతో ముందుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, లైన్స్ క్లబ్ సభ్యులు బాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో నూతన శాస్త్రీయ పద్ధతులను పాటించాలి

జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి

గరిడేపల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త :



వ్యవసాయ రంగంలో నూతన శాస్త్రీయ పద్ధతులను రైతాంగం పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్‌రెడ్డి సూచించారు. మండలంలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన్ కేంద్రంలో 20వ విడత పిఎం కిసాన్ సమ్మాన్‌నిధి యువజన పథకం నగదు బదిలీ ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమంలో శనివారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొనిమాట్లాడారు. దేశంలో 50 శాతాని కి పైగా జనాభా వ్యవసాయం పై ఆధారపడి ఉందని తెలిపారు. వ్యవసాయంలో తీసుకువచ్చే నూతన శాస్త్రీయపద్ధతులను రైతులు ఉపయోగిస్తే ఎంతో లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. దేశ జనాభా రోజు రోజుకి పెరుగుతుందని దీనిని దృష్టిలో పెట్టుకుని ఆహార భద్రతపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. దీనిలో భాగంగానే రైతులకు ఉపయోగపడే అనేక స్కీములను, సబ్సిడీలను అందజేస్తున్నట్లు తెలిపారు. రైతులందరూ కేవలం ఒకే పంటపై ఆధారపడకుండా సమగ్ర వ్యవసాయ విధానంలో భాగంగా వరితోపాటు, కూరగాయలు, పండ్ల మొక్కలు, పెరటి కోళ్లు, పశువులు, చేపల పెంపకం చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చు అని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో పీఎం కిసాన్ 20వ విడత నిధులను లబ్దిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. పీఎం కిసాన్ పథకం నగదు బదిలీ ప్రత్యక్ష వీక్షణ కార్యక్రమాన్ని రైతులతో పాటు వీక్షించారు. మన రాష్ట్రంలో 30 లక్షల 48 వేల పైగా రైతులకు ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్నారని తెలిపారు. ఈ రైతులందరికీ 620 కోట్లకు పైగా నిధులు విడుదలయ్యాయని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త కేవీకే ఇన్చార్జి డి నరేష్, శాస్త్రవేత్తలు సిహెచ్ నరేష్, కిరణ్, మాధురి, ఆదర్శ్, అక్షిత్, సుగంధి, కంప్యూటర్ ప్రోగ్రామర్ నరేష్, ప్రీతమ్‌కుమార్, ఇఫ్కో కంపెనీ ఏరియా మేనేజర్ వెంకటేశ్వర్లు, రైతులు, పాల్గొన్నారు.

## చిన్నారులను అంగన్‌వాడీలలో చేర్పించాలి

నేరేడుచర్ల, ఆగస్టు 2, ప్రభాతవార్త :



మండలకేంద్రమైన 4వ అంగన్‌వాడీకేంద్రంలో శనివారం జరిగిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాల సభలో గ్రామ కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ ఫరీద్‌మాట్లాడుతూ గ్రామాల్లో గల చిన్నారులందరినీ అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని కోరారు. 3 సంవత్సరాల వయసు నుంచి 5 సంవత్సరాల వయసు వరకు చిన్నారులందరికీ మంచి పోషకాహారములు, విద్య, వైద్యం, అనేక సదుపాయాలు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను ఉపయోగించుకోవాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు ఉన్న అనేక సదుపాయములు, సౌకర్యాలు, పోషకాహారములు, విద్య, వైద్యం గురించి వివరించారు. ఈ నెల 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను, అవేర్‌నెస్ కార్యక్రమాలను శ్రద్ధగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఉల్లి ప్రియాంక, బొగ్గవరపు శ్రీదేవి, కర్నాటిలక్ష్మి, శ్రీవిద్య, శ్రీలత, రత్నకుమారి, జనిగె వెంకటనర్సమ్మ, విక్టోరియా, ఉమ, సురేష్‌తోపాటు అంగన్‌వాడీకేంద్రాల టీచర్లు, ఆయాలు, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## చిన్నారులను అంగన్‌వాడీలలో చేర్పించాలి

మేళ్లచెరువు ఆగస్ట్ 2 ప్రభాతవార్త

మండలకేంద్రమైన 4వ అంగన్‌వాడీకేంద్రంలో శనివారం జరిగిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాల సభలో గ్రామ కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ ఫరీద్‌మాట్లాడుతూ గ్రామాల్లో గల చిన్నారులందరినీ అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని కోరారు. 3 సంవత్సరాల వయసు నుంచి 5 సంవత్సరాల వయసు వరకు చిన్నారులందరికీ మంచి పోషకాహారములు, విద్య, వైద్యం, అనేక సదుపాయాలు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను ఉపయోగించుకోవాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు ఉన్న అనేక సదుపాయములు, సౌకర్యాలు, పోషకాహారములు, విద్య, వైద్యం గురించి వివరించారు. ఈ నెల 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను, అవేర్‌నెస్ కార్యక్రమాలను శ్రద్ధగా నిర్వహించాలని కోరారు.

## ఫర్టిలైజర్ షాపులు ఆకస్మిక తనిఖీచేసిన కలెక్టర్

జనగామ టౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త :

జనగామ పట్టణంలోని సుదర్శన్ ఫర్టిలైజర్ దుకాణంను శనివారం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆకస్మిక తనిఖీ చేసి స్టాక్ వివరాలను, ఇప్పటివరకు జరిగిన అమ్మకం వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా విషయంలో రైతులకు ఇబ్బంది కలిగించవద్దని, జిల్లాలో సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలి



ఆలేరు ఆగస్టు 2 ప్రభాతవార్త

మలిదశ తెలంగాణ ఉద్యమకారుల జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారులు జనార్దన్ అన్నారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలో మొరిగాడి వెంకటేష్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 5న ఆలేరు పట్టణ కేంద్రంలో జరిగే విస్తృతస్థాయి జనరల్ బాడీ సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో చెక్క వెంకటేష్, పసుపునూరి వీరేశం, పిక్క శ్రీనివాస్, ఆడెపు బాలస్వామి, ఆకవరపు మోహన్ రావు ,ఇక్కిరి శ్రీనివాస్, ఎలగందుల నరేష్, ఆకవరపు మోహనరావు, ఇక్కిరి శ్రీనివాస్, ఎలగందుల సురేష్, కందగట్ల నరేందర్, కెమిడి ఉప్పలయ్య, ఆలేటి కిషన్,రచ్చ రామనర్సయ్య,బడుగుల జహంగీర్,పూల నాగయ్య,చిమ్మి అబ్బసాయిలు, కర్రె అశోక్, కోటగిరి ఆంజనేయులు,బందెల సుభాష్,దూడం మధు,చాగంటి కృష్ణ, కె.అంజయ్య,పాత్రికేయులు, ఎలక్ట్రానిక్ ప్రతినిధులు ఎలుగల కుమారస్వామి, మంచన మల్లేశం,రవి, కూల్ల సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన జెడ్పి సీఈవో

యాదగిరిగుట్ట, ఆగస్టు 2 ప్రభాతవార్త



యాదగిరిగుట్ట లోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను శనివారం జెడ్పి సీఈవో శోభారాణి పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు తాసిల్దార్ ఎంపీడీవో ఇతర సిబ్బందితో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో పలు సూచనలు ఇచ్చారు. మల్లాపురంలో మొక్కలు నాటారు. హరిత విప్లవంలో ప్రతి ఒక్కరూ బాగా స్వాములు కావాలని ఈ సందర్భంగా జెడ్పి సీఈవో శోభారాణి కోరారు.

## పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు



మోటకొండూర్ ఆగస్టు 2 ప్రభాతవార్త

మండలంలో వివిధ పాఠశాలలో శనివారం పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి మధుసూదన్ ఆధ్వర్యంలో పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రిబ్యూ టరీ పెన్షన్ స్కీమ్ రద్దు కోసం సెప్టెంబర్ 1న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నాను చేపట్టనున్నట్లు . రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ట్లుగా పాత పింఛన్ విధానాన్ని పునరు ద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమ స్యలను పరిష్క రించడంలో సంఘం రాజీ పడని పోరా టాలు చేసిందని అన్నారు. ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షుడు కే ఉమా శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీపతి నరేందర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కే సోమయ్య, నర్సి రెడ్డి, జిల్లా కార్యదర్శి బి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ పనిముట్లు సద్వినియోగం చేసుకోవాలి

మోటకొండూర్ ఆగస్టు 2 ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాల రైతులు వ్యవసాయ యాంత్రీకరణ పథకం అమలు కోసం 7 లక్షల 21వేయిల రూపాయలు మంజూరు చేయబడినట్లు రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా పవర్ స్ప్రేయర్, గడ్డి కట్టర్,విత్తనం వేసే యంత్రం, తదితర వస్తువులు కొరకు ధరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన డిపిఓ



తుర్కపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం చోక్ల తండా, బబ్లు నాయక్ తండా, రుస్తాపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను శనివారం జిల్లా పంచాయతీ అధికారి సునంద పరిశీలించారు. అనంతరం నర్సరీలను, ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు కొండయ్య, అల్తాఫ్, సుప్రజ ,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిక్షమయ్యగౌడ్

రాజాపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త

రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామం చెందిన గీత కార్మికుడు గొడిసెల శ్రీరాములు గౌడ్ ఇటీవల తాటి చెట్టు పైనుండి పడి మృతిచెందగా శనివారం మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు. రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్,మాజీ, జెడ్పిటిసి గోపాల్ గౌడ్, మండల్ జలసాధన సమితి అధ్యక్షులు ఎర్రగోకుల జశ్వ0త్, మండల బిసి సెల్ ప్రధాన కార్యదర్శి కనకయ్య, యువజన విభాగమ అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, దూది వెంకటాపురం గ్రామ శాఖ అధ్యక్షులు కొలనుపాక రాజు, నేరెళ్ల మల్లేష్, కిష్టయ్య, స్వామి, రాజు, రవి, మదర్ గౌడ్, వీరస్వామి, వెంకటయ్య గౌడ్, సురేష్ గౌడ్, బి.శిరీష ఆగ్నేష్, దుగ్గల విష్ణు సందిల భాస్కర్ గౌడ్, వరుణ్ రమేష్, బాలకృష్ణ మోత్కుపల్లి, తదితరులు పాల్గొన్నారు. మృతుని కుటుంబానికి బూడిద బిక్షమయ్యగౌడ్ పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



.ఆలేరు ఆగస్టు 2 ప్రభాతవార్త

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు సేవలు అందించాలని జిల్లా అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. శనివారం ఆలేరు మండలం శారజీపేట గ్రామం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిత తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.వర్షాకాలం అయినందున అంటువ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పాటించవలసిన జాగ్ర తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందులను అందుబా టులో ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం, ప్రాథమిక పాఠశాలను సందర్శించి పని తీరును సమీక్షి ంచారు. గ్రామంలో నిర్మాణం జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులను త్వరగా నిర్మించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, ఎం పి ఓ అనురాధ, హెచ్ ఈ ఓ యాకన్న, పంచాయతీ కార్యదర్శి స్వప్న కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ దారులు ఇబ్బందులు పడకుండా చూడాలి

ఆలేరు ఆగస్టు 2 ప్రభాతవార్త

ఆలేరు పట్టణంలో ప్రతినెల పెన్షన్ తీసుకునే పెన్షన్ దారులు ఇబ్బందులు పడకుండా చూడాలని బిజెపి సీనియర్ నాయకుడు బందెల సుభాష్ అన్నారు శుక్రవారం పట్టణ కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ ను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ కోసం వచ్చే వికలాంగులు వితంతువులు వృద్ధులు లబ్ధిదారులకు కంటి చూపు ఐరిస్ ద్వారా పెన్షన్ పంపిణీ చేస్తున్నారని తదితర సాంకేతిక సమస్యలతో కంటిచూపు సామాజిక మాధ్యమంలో రాకపోవడంతో పెన్షన్ ఇవ్వడం లేదని అన్నారు దీని వలన పెన్షన్ కోసం ఉదయం నుండి సాయంత్రం వరకుఆకలి దప్పులకు ఓర్చుకుని పెన్షన్ దారులు పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు




## అమెరికాలో వరలక్ష్మీ వ్రత పూజలు చేసిన రాజపేట వాసులు





రాజాపేట ఆగస్టు 2 ప్రభాతవార్త

రాజపేట మండల కేంద్రంలో చెందిన పొద్దుటూరి మమత శ్రీనివాస్ దంపతులు వారి కుటుంబ సభ్యులు శ్రవణ మాసం రెండవ శుక్రవారం వరలక్ష్మీ వ్రత పూజలను అమెరికాలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీ సమీప శ్రీ శివవిష్ణు దేవాల యంలో వరలక్ష్మీ వ్రతంలో తేజస్విని పొద్దుటూరి పాల్గొనున్నారు. ఈ శుభావసరంలో తేజస్విని పొద్దుటూరి పాల్గొని పూజా కార్యక్రమాల్లో భక్తిపూర్వకంగా పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలలోని భారతీయులు పాల్గొని తమ సంతోషం వ్యక్తం చేశారు.

## ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి: కలెక్టర్

తుర్కపల్లి, ఆగస్టు 2 ప్రభాత వార్త

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ



ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి గృహప్రవేశాలు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, హౌసింగ్ ఏ ఈ నరేష్, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, కారోబార్ శ్రీశైలం యాదవ్, నాయకులు బాలు యాదవ్, గ్రామపంచాయతీ సిబ్బంది యాకూబ్ ,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు

## గీత కార్మికుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

రాజాపేట, ఆగస్టు 2 ప్రభాతవార్త

రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో ఇటీవల తాటి చెట్టు పై నుండి పడి మృతి చెందిన గుడిసెల శ్రీరాములు గౌడ్



కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులకు మానసిక ధైర్యాన్ని అందించి ఓదార్చారు. 5వేల రూపాయలు ఆర్థికసాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్, పార్టీ సీనియర్ నాయకులు నేరెళ్ల మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షులు కొలనుపాక రాజు, కిష్టయ్య, యువజన అధ్యక్షుడు బూడిద శిరీష్, చామకూర మదారు, చామకూర వీరస్వామి, గోడిసెల శ్రీరాములు, భీమగాని సురేష్, గడ్డం సాయి, మోత్కూపల్లి బాలకృష్ణ, తండ వెంకటేష్, మార్క శివ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ వాలీబాల్ క్రీడా మైదానం ప్రారంభం

*సూర్యాపేట ఆగస్టు 02 (ప్రభాతవార్త):*

జిల్లా పోలీస్ కార్యాలయం నందు నూతనంగా నిర్మించిన వాలీబాల్ కోర్టు శనివారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పి నరసింహా సంయుక్తంగా ప్రారంభించినారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో జిల్లా పోలీస్ శ్రమిస్తున్నారు అన్నారు. నిరంతరం విధుల నిర్వహణ వల్ల సిబ్బంది వత్తిడికి లోనవవద్దు అని కోరారు. పోలీసు సిబ్బంది శారీరక దృఢత్వం ముఖ్యం అని అన్నారు, సమయం ఉన్నప్పుడు వ్యాయామం చేయడం ఆటలు ఆడడం మంచి అని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి అని తెలిపినారు. ఎస్పి నరసింహ ఐపిఎస్ మాట్లాడుతూ వత్తిడి దూరం చేయడం, ఫిట్నెస్ కాపాడడం కోసం సిబ్బంది సంక్షేమంలో భాగంగా క్రీడా మైదానం నిర్మించాం అని తెలిపినారు. సిబ్బంది క్రీడా మైదానాలు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యం కాపాడుకోవాలని అన్నారు.



సిబ్బందితో కలిసి కలెక్టర్, ఎస్పి ఉల్లాసంగా వాలీబాల్ ఆడి సిబ్బందిలో ఉత్సాహం నింపారు. కోర్టు ఏర్పాటు కృషి చేసిన ఆర్ఐ లను, సిబ్బందిని కలెక్టర్, ఎస్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పి జనార్దన్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్న కుమార్, కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, డిఐ లు వెంకటయ్య, రాజశేఖర్, ఆర్ఐ నారాయణ రాజు, ఆర్ఐ లు సురేష్, రాజశేఖర్, కె.అశోక్, లీ.అశోక్, మహేష్, సాయిరాం, అన్వర్, స్పెషల్ బ్రాంచ్ లు, ఏఆర్ సిబ్బంది ఉన్నారు.

# సూర్యాపేట వార్త



# చెరువుకట్టపై మరమతు కోసం 10 లక్షల మంజూరు అవాస్తవం

*తిరుమలగిరి ఆగస్టు 2 (ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని 11వ వార్డులో పెద్ద చెరువు మరమ్మతు కోసం పది లక్షల మంజూరు కోసం మున్సిపాలిటీలో తీర్మానం చేసి మంజూరైన పనులు చేయలేదని రెండవ వార్డు మాజీ కౌన్సిలర్ చివరబోయిన హనుమంతు చేసిన ఆరోపణలు అవాసమని ఆ వార్డుకు సంబంధించిన పలువురు ప్రజలు ఆరోపించారు ఈ కౌన్సిలర్ గతంలో కొంతమంది మీద ఇలాంటి ఆరోపణలు చేశారని ఇలాంటి ఆరోపణలు చేయడం వల్ల ఆయన రాజకీయ లబ్ది కోసమని వారు అన్నారు ఇలాంటి వారిని నమ్మకూడదని వారు తెలిపారు చెరువు కట్ట మరమ్మత్తు కోసం ఎలాంటి ప్రపోజల్ మున్సిపాలిటీలో పెట్టలేదని తీర్మానం కూడా చేయనిది పనులు టెండరు పెట్టనిది ఏ విధంగా పనులు చేస్తారని వారన్నారు ఇలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ వార్డు ప్రజలు జిల్లా అధికారులను కోరారు

# గానుగుబండ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

*తుంగతుర్తి .ఆగస్టు 2, (ప్రభాత వార్త)తుంగతుర్తి*

మండల కేంద్రంలోని గానుగుబండ అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి టీచర్ జి శోభ ఆధ్వర్యంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎన్ఎం నాగలక్ష్మి విచ్చేసి తల్లిపాల వారోత్సవాల గురించి బాలింతలకు, గర్భిణీలకు సలహాలు సూచనలు ఇచ్చారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి అమూల్యమైన వరం అని అన్నారు. అలాగే మొదటి ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆహారమన్నారు. తల్లిపాలు బిడ్డ మేధాశక్తికి మెదడును మెరుగుపరచడానికి తోడ్పడతాయన్నారు. అలాగే విరోచనాలు నిమోనియా వంటి వ్యాధులు నుండి తల్లిపాలు రక్షిస్తాయన్నారు. భవిష్యత్తులో రక్త పోటు మధుమేహం,



ఊబకాయం వంటి జబ్బులు రాకుండా నిరోధిస్తాయన్నారు. అనంతరం మన ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి చుట్టుపక్కలో నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో కిరోసిన్ పిచికారి చేయాలన్నారు దాని వలన దోమలు చనిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త రమ, బాలింతలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# మూగజీవాలకు టీకాలు వేయించాలి

*తుంగతుర్తి . ఆగస్టు 2.(ప్రభాతవార్త*



వర్షాకాలంలో నీలి నాలుక వ్యాధి రాకుండా టీకాలు వేయించుకోవాలని జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాంతీయ పశువైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మూగజీవాలకు టీకాలు వేసే కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా గొర్రెలకు వ్యాధి రాకుండా ఇచ్చే టీకాలను గొర్రెల పెంపకం దారులు తమ గొర్రెలకు వేయించుకోవాలని అన్నారు. జిల్లా లో ఈనెల 8వ తేదీ వరకు ఈ టీకాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 202000 గొర్రెలకు టీకాలు ఇవ్వడానికి టార్గెట్ ఉందని అన్నారు. ఇప్పటి వరకు 58 వేల గొర్రెలకు టీకాలు ఇచ్చినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయక సంచాలకులు డాక్టర్ రవి ప్రసాద్, సిబ్బంది బుచ్చిబాబు, గణేష్ ,గొర్రెల పెంపకం దారులు లింగయ్య ,అవిలయ్య ,నాగయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్, సైబర్ నేరాల పై అవగాహన

*మద్దిరాల/ ఆగస్టు 2:(ప్రభాత వార్త :*



జిల్లాఎస్పీ కె నరసింహా ఐపిఎస్ ఆదేశాల మేరకు మద్దిరాల ఎస్ ఐ వీరన్న మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల కళాశాలలో షీ టీమ్స్, సైబర్ రోడ్డు ప్రమాదాలపైన, పోలీసు కళాబృందంతో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహా ఐపిఎస్ ఆధ్వర్యంలో షీ టీమ్స్, డ్రగ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,ఎటిఎం కార్డ్ వివరాలు,ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై100కుసమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి. విద్యార్థినిలు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెట్టినట్లయితే వేధించినట్లయితే షీ టీం కి సమాచారం ఇవ్వండి. మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను దిశ లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టిన అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శైలజ, పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ హరికృష్ణ, కళాబృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోపయ్య, చారి, గురులింగం, నాగార్జున,కృష్ణ, విద్యార్థినిలు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

*తుంగతుర్తి . ఆగస్టు 2. (ప్రభాతవార్త*

గానుగబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రుద్ర రామచంద్రు ఆధ్వర్యంలో అర్హత కలిగిన వారికి రేషన్ కార్డులు మంజూరు చేసినందుకు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే మందుల సామేలు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తహసిల్దార్ ఆదేశాల ప్రకారం గ్రామంలో మంజూరైన 53 కార్డులను పంపిణీ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గతంలో 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ పులి ముత్తయ్య ,జలంధర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమంలో అమరులైన గీతా కార్మికుల పోరాటాలు మరువ లేనివి

*.నూతనకల్.. ఆగస్టు 02 (ప్రభాతవార్త.*

.ఆగస్టు 2 నుండి 18 వరకు సూర్యాపేట జిల్లాలో నిర్వహించే అమరులయాదిలో సామాజిక చైతన్య యాత్ర కార్యక్రమమును జయప్రదం చేయాలని కోరుతూ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో కల్లు గీత కార్మిక సంఘం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడుగా పనిచేసిన అమరజీవి,ఉద్యమ నాయకుడు తొట్ల మల్సూర్ స్వగ్రామం నుండి యాత్రను ప్రారంభించినట్లు కల్లు గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు ఎలుగూరి గోవింద్,మడ్డి అంజిబాబు లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడి అమరులైన వారిని గుర్తు చేసుకుంటూ గౌడ,గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లాలో చైతన్య యాత్ర నిర్వహించడం జరుగుతుందని,రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సంఘం కోసం కల్లుగీత కార్మికుల కొరకు నిరంతరం అహర్నిశలు కృషి చేసిన అమరుడైన తొట్ల మల్సూర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి బైక్ ర్యాలీని ప్రారంభించి జిల్లాలో నలుమూలల్లో అమరులైన ధర్మ బిక్షం,వర్దెల్లి బుచ్చి రాములు,వర్దెల్లి రాములు, మండవ పెద్ద రామచంద్రయ్య, గంధం చిన్న రాములు, బెల్లంకొండ సోమయ్య,మండవ నారాయణ, బొక్క పుల్లయ్య,శిగ కోటయ్య, కాసాని సీతారాములు,కాసాని గోవిందు,బొడ్డు పిచ్చయ్య, బట్టిపల్లి రంగయ్య,నల్లపాటి లక్ష్మీ నరసయ్య,నల్లపాటి కృష్ణమూర్తి, మండవ కోటయ్య,దేశగాని వెంకన్న, కాట్ల వెంకటయ్య, యర్రగాని వీరయ్య లను యాది చేసుకుంటూ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి రోజు 18న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ వద్ద ఈ యాత్ర ముగుస్తుందని తెలిపారు. కల్లుగీత కార్మికులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు పెన్షన్ 4 వేలకు,ఎక్స్ గ్రేషియా 10 లక్షలకు పెంపు,సొసైటీ కి 5 ఎకరాల భూమి,నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ అభివృద్ధి చేసి, ఖిలాషాపూర్ లో ఉన్న పాపన్న కోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని, ఖిలాషాపూర్ గ్రామానికి వెళ్ళే దారిలో ఎంట్రన్స్ ఆర్చ్ ఏర్పాటు చేయాలను డిమాండ్ చేశారు.ప్రమాదాల నివారణకు వృత్తి చేసే గీత కార్మికులందరికీ సేఫ్టీ కిట్టు ఇవ్వాలని,పెండింగ్ ఎక్స్ గ్రేషియా డబ్బులు 12 కోట్ల 96 లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అబ్బగాని బిక్షం, ఉయ్యాల నగేష్,బత్తుల జనార్ధన్, గుణగంటి కృష్ణ ,బట్టిపల్లి నాగ మల్లయ్య, నోముల వెంకన్న,బుర్ర యల్ల గౌడ్, ఆకుల రమేష్, గుండగాని శ్రీనివాస్,బోడ పరుశురాములు,బోడ సైదులు, మండల నాయకులు మొగుల్ల వెంకన్న, మొగుల్ల ఉప్పలయ్య, బొడ్డు సైదులు,తొట్ల అచ్చయ్య, తొట్ల లింగయ్య,మద్దెల సురేందర్, బండపల్లి యాదగిరి,మొగుల్ల రవి, బండపల్లి శ్రీను,తొట్ల శీను, మారగాని ముత్తయ్య,బొడ్డు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాధర్నాలను విజయవంతం చేయాలి

...చింతపల్లి ఆగస్టు2 ప్రభాత వార్త

: ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపుమేరకు ఆగస్టు 5 వ తేదీనన జిల్లా కేంద్రాలలో, ఆగస్టు 23న హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి మహాధర్నా లను విజయవంతం చేయాలని కోరుతూ చింతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ లో మధ్యాహ్నం విరామం లో చింతపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాద్యాయులు రమావత్ లక్ష్మి ౖ చేతుల మీదుగా కరపత్రాలు విడుదల చేసారు..ఈ సందర్భంగా యు టి ఎఫ్ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు నిర్వహించే పోరాటాలలో ఉపాధ్యాయుని ముందు ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు సిలివేరు నారాయణ, జిల్లా కమిటీ సభ్యులు దేవకుమార్, పురుషోత్తమ రాజు, నాంపల్లి యుటీఎఫ్ మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ, మర్రిగూడ మండల ప్రధాన కార్యదర్శి పున్న కృష్ణయ్య, చింతపల్లి మండల ఉపాధ్యక్షులు వెంకటేశం,కృష్ణయ్య, డి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ నాగేంద్రమ్మ, శివలీల,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాల కు ప్రహారిగోడ నిర్మించాలి



చింతపల్లి ఆగస్టు 2 ప్రభాత వార్త

:భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ హాస్టల్ సంరక్షణ ప్రభుత్వ విద్య పరిరక్షణకై చేపట్టిన సైకిల్ యాత్ర శనివారం చింతపల్లికి చేరుకుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూర్బా హాస్టల్ విద్యార్థులతో నాయకులు సందర్శించారు.అనంతరం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపునరేష్ కంభంపాటి శంకర్ మాట్లాడుతూ చింతపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సుమారు 300 మంది విద్యార్థులు విద్యను కొనసాగిస్తున్నారు.పాఠశాలకు చుట్టు ప్రహరి గోడ లేకపోవడంతో విషాసర్పాలు పశువులు,ఆకతాయిలు పాఠశాలలకు వచ్చి పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులకు అటంకం కలిగించే విధంగా ఉందని అన్నారు. తక్షణమే నల్గొండ జిల్లా కలెక్టర్ తన వ్యక్తిగత నిధులనుంచి చింతపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు చుట్టూ ప్రహార కూడా నియమించాలని అన్నారు. అదేవిధంగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఇప్పటివరకు దుప్పట్లు ఇవ్వలేదని ఒక జత యూనిఫామ్ ఇచ్చి రాష్ట్రప్రభుత్వం చేతులు దులుపుకుందని అన్నారు. రాష్ట్రంలో పాలకులు మారినా ప్రభుత్వాలు మారిన పేద మధ్యతరగతి విద్యార్థుల బతుకులు ఏమాత్రం మారడం లేదని సందర్శన సైకిల్ యాత్ర ఆవేదన వ్యక్తం చేసింది . నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సమస్యల పరిష్కారం కోసం తాగుతున్న సైకిల్ యాత్ర విద్యార్థుల సమస్యలను అధ్యయనం చేసి ప్రభుత్వానికి మరియు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చి సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులతో కలిసి బలమైన సమరశీల విద్యార్థి పోరాటాలు నిర్వహిస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్,కుంచం కావ్య,బుడిగ వేంకటేష్, స్పందన, కోరే రమేష్, మరుపాక కిరణ్ ,ముస్కు రవిందర్ , రాకేష్, వినోద్,జగన్, వీరన్న, శంకర్, నవదీప్, ప్రణిత్, భార్గవ్, సాయి తదితరులు పాల్గొన్నారు

## ఎల్ఈడి స్క్రీన్ పై ప్రధాని మోడీ ప్రత్యక్ష ప్రసారం

నిడమనూరు ప్రభాతవార్త ఆగస్టు 2



పీఎం కిసాన్ పథకంలో భాగంగా శనివారం మండలంలోని రైతు లకు రైతు వేదిక లో ఎల్ఈడి స్క్రీన్ పై ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగాన్ని రైతులకు వీక్షి ంపజేశారు. వారణాసిలో ప్రధాని కిసాన్ పథకం కింద 20 విడత నిధులను దేశంలో నీ నిధులు అన్ని రాష్ట్రాల రైతుల ఖాతాల్లోకి విడుదల చేశారు. ఈ ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులకు ప్రత్యక్షంగా స్క్రీన్ పై ప్రసారాన్ని నిర్వహించారు. మద్రాస్ ఫర్టిలైజర్ లిమిటెడ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రైతు వేదిక నిడమనూరు యందు ఏర్పాటు చేయడం ద్వారా రైతు వేదికలో ఎల్ ఈ డి స్క్రీన్ పై నరేంద్ర మోడీ ప్రత్యక్షంగా రైతులకు వీక్షి ంపజేశారు. ఈ కార్యక్రమంలో మద్రాస్ ఫర్టిలైజర్స్ అడిషనల్ మేనేజర్ రామారావు, ఏ ఈ ఓ,దండెం విజయ్ చంద్ర, అగ్రికల్చర్ మార్కెట్ సెక్రటరీ చందర్రావు పిఏసిఎస్ సీఈవో బుచ్చల జానయ్య, రైతులు చామల యాదగిరి రెడ్డి, నరసింహారెడ్డి, వెంకటేశ్వరరావు, రాజేందర్ రెడ్డి, ఇంద్రారెడ్డి నాగార్జున రెడ్డి తదితరులు

## పంగ సుశీల మృతికి సంతాపం

గుండాల ,ఆగస్టు 2 ప్రభాతవార్త :



మండలంలోని మసాన్ పల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన పంగ సుశీల కుటుంబాన్ని పరామర్శించేందుకు పలువురు నాయకులు వెళ్లారు. ఈ సందర్భంగా పంగ మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పరమర్శించారు . ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణ రెడ్డి మాజీ సర్పంచ్ చుంచు యాదగిరి, సీనియర్ నాయకులు మద్దుల బాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రంజిత్ రెడ్డి, చంద్రగిరి యాదగిరి తదితర నాయకులు పరామర్శించారు.

## ఎనిమిది లక్షల నిధులతో కెనాల్ జంగల్ కటింగ్ పాల్గొన్న ఎమ్మెల్యే

రాయపర్తి ప్రభాతవార్త ఆగస్టు 2

తిరుమలయాపల్లి గ్రామంలో డి.బి.ఎం 55 కెనాల్ పూడికతీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి.రాయపర్తి మండలం తిరుమలయాపల్లి గ్రామ పరిధిలో ఆపరేషన్ !! మెయింటెనెన్స్ (వీ!!లీ) నిధుల నుండి సుమారు రూ.8 లక్షల వ్యయంతో డి.బి.ఎం 55 కెనాల్‌లో జంగల్ క్లీనింగ్ మరియు పూడికతీత పనులను పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రైతులు సాగునీటి కొరతతో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోంది. ఈ పనులు పూర్తయిన తరువాత తిరుమలయ్యపల్లి గ్రామ పరిధిలోని సుమారు 500 ఎకరాల సాగు భూములకు నిరంతరాయంగా నీటి సరఫరా జరుగుతుంది. ఈ కెనాల్‌లో సంవత్సరాలుగా పేరుకుపోయిన గడ్డిని, పూడికను పూర్తిగా తొలగించి, నీటి ప్రవాహం మెరుగుపర్చేలా చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు. రాయపర్తి మండలం అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని గతంలో ఇలాంటి అభివృద్ధి చేయలేదు మాటల ప్రభుత్వం వాళ్లది చేతల ప్రభుత్వం నాది అని ఎమ్మెల్యే శేషం రెడ్డి తెలియజేశారు.ఇందులో భాగంగా నియోజకవర్గంలోని అన్ని ప్రాజెక్టుల పరిధిలో ఉన్న కెనాళ్లలో కూడా శుద్ధి పనులు దశలవారీగా చేపడతామని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. రైతులకు ఎప్పటికప్పుడు సాగునీటి లభ్యత పెంచేందుకు తాను ప్రతి స్థాయిలో ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు..కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, బ్లాక్ మరియు మండలం అధ్యక్షులు, గ్రామ పెద్దలు, రైతులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.






## రుణమాఫీ ఏలాంటి షరతులు లేకుండా అమలు చెయ్యాలి

భువనగిరి రూరల్ ఆగస్టు 2 ప్రభాతవార్త:



వ్యసాయం తరువాత దేశంలో అత్యంత నైపుణ్యం కలిగిన చేనేత పరిశ్రమ మోడీ ప్రభుత్వ విదానాలతో పూర్తిగా నిర్వీర్యం అయిందని, పనులులేక చేనేత కార్మికులు ఆత్మహ త్యలకు పాల్పడుతున్నారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జాహంగీర్ అన్నారు. శనివారం చేనేత కార్మికులను ఉద్దేశించి మాట్లాడ ుతూ.... గతంలో చేనేత కార్మికులకు ఉన్న ఐసీఐసీ లోంబార్డ్, హెల్త్ఇన్సరెన్స్, హౌజ్ కం వర్క్ షెడ్, చేనేత సబ్సిడీ లాంటి అనేక సంక్షేమ పథకాలతో పాటు చేనేత సంక్షేమబోర్డును రద్దు చేసి, ఎన్నడూ లేనివిధంగా నూలు, రంగులు ముడి సరుకులపై, నేసిన బట్టలపై జీఎస్టీ పేరుతో పన్నులు వేసి బీజేపీ ప్రభుత్వ పాలనలో చేనేత రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించ్చారు. చేనేత సంక్షేమ బోర్డును పునరుద్దరించి, నేసిన బట్టలను ప్రభుత్వమే కొనుగోలు చెయ్యాలని కోరారు. ఇల్లులేని నిరుపేద చేనేత కార్మికులకు ఇంటి స్థలంతో పాటు, కేంద్రం 10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షలతో హౌజ్ కం వర్క్ షెడ్ నిర్మించాలని, జియోట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికునికి నేతన్న భరోసా, చేనేత రుణమాఫీ ఏలాంటి షరతులు లేకుండా లక్ష రుణమాఫీ అమలు చెయ్యాలని కోరారు. వృత్తిరక్షణ, వృత్తిదారుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చెప్పట్టాలని డిమాండ్ చేశారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 02 ప్రభాతవార్త:

మండలంలోని సిద్దాపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలలో శనివారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు జరిపారు. ఈ సమావేశాల్లో సూపర్వైజర్ వాణిశ్రీ మాట్లాడుతూ తల్లిపాల ప్రాధాన్యతను తెలియజేశారు. ప్రభుత్వం పేద మహిళల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుంటుందన్నారు. తల్లులు బిడ్డ పుట్టిన వెంటనే అపోహాలను వీడి తల్లిపాలు త్రాగించాలని కోరారు. తల్లిపాల వలన బిడ్డ ఆయుష్షును పెంచిన వారవుతారని పేర్కొన్నారు. ముర్రుపాలు బిడ్డ రోగ నిరోధక శక్తిని పెంచుతుందన్నారు. డబ్బా పాలు వద్దు.. తల్లిపాలేముద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడబ్లూటి మేఘలత, పేరెంట్స్ సోనీ, మానస, స్వాతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల పక్షాన కమ్యూనిస్టు పార్టీ

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 02 ప్రభాతవార్త:

పేద ప్రజల పక్షాన కమ్యూనిస్టు పార్టీ ఉండి ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఎంపికైన జిల్లా కార్యదర్శికి, జిల్లా కార్యవర్గ సభ్యులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న బునాదిగాని కాలువ పనులను వెంటనే పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని కోరారు. మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ ఉనికి చాటుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డికి, జిల్లా సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ, చెడే చంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల ముత్యాలు, కుసుమని హరిచంద్ర, ఎండి ఇమ్రాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాసికంటి లక్ష్మీ ్మనరసయ్య, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం, సహకారదర్శి ఎండి నయుం, మండల నాయకులు యాస బుచ్చిరెడ్డి, జల్లి రాములు, సుల్తాన్ పురుషోత్తం, జక్క దయాకర్ రెడ్డి, సోలిపురం లింగారెడ్డి, కసరబోయిన సత్తయ్య, గుర్రం రాజమణి బొబ్బల లాల్ రెడ్డి, కల్వల నరసయ్య, పంజాల వెంకటేశం, మజ్జిగ నరసయ్య, సోమనబోయి నరసింహ, మారుపాక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులు చేదించిన పోలీసులు

పెన్ పహాడ్, ఆగస్టు 2( ప్రభాత వార్త )

తాళం వేసిన ఇండ్లలో దొంగతనం చేస్తున్న దొంగను పట్టుకున్న పెన్ పహాడ్ ఎస్ ఐ కస్తాల గోపికృష్ణ , సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం చివ్వెంల మండలం తుల్జారావుపేట గ్రామానికి చెందిన ధరావత్ మణి రామ్ (40)అను అతను 28 జులై రోజున ఉదయం సుమారు 11 గంటలకు లకవాత్ లక్ పతి యొక్క ఇల్లు తాళం వేసి ఉండటం గమనించి అట్టి ఇంటిలోకి మణి రామ్ గోడ దూకి లోపలి వెళ్లి ఇంటి తాళంను గడ్డ పారాతో పగులగొట్టి అట్టి ఇంటిలో ఉన్న ఒక తులం బంగారం మరియు 5000 నగదు ను దొంగిలించుకొని దొంగ సొత్తుతో పారిపోయినాడు. లఘుపతి యొక్క పిర్యాదు మేరకు ఎస్సై కస్తాల గోపి కృష్ణ కేసు విచారణ చేసి విచారణ లో బాగంగా క్లూస్ ఆదరంగా శనివారం



నేరస్తుడిని తన ఇంటి వద్ద ఉండగా పట్టుబడి చేసి అతని వద్ద నుండి దొంగ సొత్తు ని రికవరీ చేసి సి ఐ రాజశేఖర్ అధ్వర్యంలో నిందుతుడిని రిమాండ్ కు పంపడం జరిగిందని తెలిపారు.

## శ్రీ సంతోషిమాత దేవాలయంలో అమ్మవారి జన్మదిన వేడుకలు



సూర్యాపేట టౌన్, ఆగస్టు 02, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఈనెల 7 గురువారం నుండి 9 శనివారం వరకు మూడు రోజులపాటు శ్రీ సంతోషిమాత అమ్మవారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేష్ గుప్త, బ్రాహ్మం0డ్ల పల్లి మురళీధర్లు తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయ ఆధ్యాత్మిక గ్రంథాలయంలో శ్రీ సంతోషిమాత అమ్మవారి జన్మదిన వేడుకల కరపత్రాన్ని కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 7 గురువారం ఉదయం కలశ స్థాపన, గణపతి పూజ, పుణ్యాహవాచనం తో పూజలు ప్రారంభమై రుద్ర హోమం, లలిత హోమం 8 న శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని ఉదయం 8 గంటలకు, ఉదయం 10 గంటలకు రెండు బ్యాచ్లుగా వరలక్ష్మీ వ్రతములతో పాటు ఉదయం, రుద్ర హోమం ఉద్యాపన వ్రతం,సాయంత్రం లలితా హోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 9 శనివారం రాఖీ పౌర్ణమి అమ్మవారి జన్మదిన సందర్భంగా తెల్లవారుజామున ప్రత్యేక అభిషేకములతో పాటు ఉదయం 10 గంటలకు రాఖీ ఉత్సవం, ఉద్యాపన వ్రతం, వడి బియ్యం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం అమ్మవారికి నామకరణ మహోత్సవం, పవళింపు సేవా కార్యక్రమం నిర్వహించి పూర్ణాహుతితో జన్మదిన వేడుకలు పరిసమాప్తి చేయనున్నట్లు తెలిపారు. శ్రావణమాసం సందర్భంగా శ్రావణమాసంలో వచ్చే అన్ని మంగళవారాలు ఉదయం 9 గంటలకు మంగళ గౌరీ దేవి వ్రతాలు, అన్ని శుక్రవారములు సాయంత్రం వైభవలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉపాధ్యక్షులు నరేంద్రుని విద్యాసాగర్ రావు, పబ్బా ప్రకాష్ రావు, ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్ కమిటీ సభ్యులు బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, తాళ్లపల్లి రామయ్య, దేవరశెట్టి సోమయ్య, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ఉపాధ్యాయుడికి కొవ్వొత్తులతో నివాళి

సూర్యాపేట టౌన్, ఆగస్ట్ 02, ప్రభాతవార్త:

వివిధ పాఠశాలల్లో, కళాశాలల్లో ప్రైవేట్ ఆధ్యాపకుడిగా పనిచేసి గత శుక్రవారం రాత్రి హార్ట్ స్ట్రోక్ తో మరణించిన సీనియర్ ఫిజిక్స్ అధ్యాపకులు తిరుమలేష్ మృతికి సంతాప సూచకంగా స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం జిల్లా , పట్టణ కమిటీ ఆధ్వర్యంలో క్రొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ అధ్యక్షులు పిల్లలమర్రి కలింగం, పట్టణ అధ్యక్షుడు కంచి వెంకన్న, గౌరవ సలహాదారుడు జానయ్య, ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి ఉపేందర్, ఉపాధ్యక్షులు రాజశేఖర్, మహేష్ యాదవ్, జిల్లా ట్రెజరర్ బాలకృష్ణ, సహాయ కార్యదర్శి లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు రావర్తి నాగరాజు, గాజుల లక్ష్మణ్ తెలంగాణ ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం పట్టణ కమిటీ



ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, లింగయ్య, ప్రధాన కార్యదర్శి ఇటికల సైదులు, సంయుక్త కార్యదర్శి గురుమూర్తి, కోశాధికారి నాగులు, సహాయ కార్యదర్శి సుధాకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు మండల వెంకన్న, జనార్దన చారి, తెలంగాణ లెక్చరర్స్ ఫోరం అధ్యక్షులు గోపీనాథ్, ప్రైవేట్ అధ్యాపకులు నాగలింగం, వెంకటరెడ్డి రమేష్ గౌడ్ ,మల్లికార్జున్, గోపి, హఫీజ్, తదితరులు పాల్గొన్నారు

## వగ్గు జనార్ధన్ సేవలు మరువలేనివి

సూర్యాపేట టౌన్, ఆగస్టు 02, ప్రభాతవార్త:

వగ్గు జనార్దన్ ప్రధానోపాధ్యాయులుగా ప్రాథమిక పాఠశాలల అభివృద్ధికి



విశేషమైన కృషి చేశారని,వారి సేవలు మరువలేనివని పిఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్ అన్నారు. మోతె మండలం నామవరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వగ్గు జనార్దన్ పదవి విరమణ కార్యక్రమం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్స్ నందు కనుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్ టి యు కృషి ఫలితంగానే ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగీకరించారని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ముఖ్యమంత్రిని కలిసి మాట్లాడడం వల్లనే ప్రమోషన్లు సాధ్యం అయినాయని అన్నారు. వగ్గు జనార్దన్ పదవివిరమణ తరువాత ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని అన్నారు. సూర్యాపేట జిల్లాలో ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పిఆర్టియు యూనియన్ లో చేరి సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పిఆర్టియు ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు. నూతన పెన్షన్ విధానం రద్దు చేసి, పాత పిఏఫ్ పెన్షన్ విధానాన్ని తీసుకురావడానికి తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వగ్గు జనార్దన్ రోజారమణి దంపతుల ను ఉపాధ్యాయులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మోతె మండల అధ్యక్షుడు ఊట్కూరు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి మడిపెల్లి కిరణ్, ఒగ్గు జనార్దన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## ఔషధ మొక్కలు ఆరోగ్యానికి అద్భుతమైన వరం

.సూర్యాపేట ఆగస్టు 02 ప్రభాతవార్త

: పట్టణ పరిధిలోని ప్రతిష్ట ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రాంగణంలో శనివారం "ఔషధ మొక్కల పునఃస్థాపన" అనే కేంద్ర ఇతివృత్తంతో వనమహోత్సవం2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ సిహెచ్. హన్మంతరెడ్డి, కళాశాల చైర్పర్సన్ డాక్టర్ ఎం. శివరామకృష్ణతో కలిసి కళాశాల బొటానికల్ గార్డెన్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ హన్మంతరెడ్డి మాట్లాడుతూ, "ఔషధ మొక్కలు మన ఆరోగ్యానికి అద్భుతమైన వరం అని పేర్కొన్నారు. ఇవి పర్యావరణ పరిరక్షణతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయన్నారు. యువతలో పచ్చదనం పట్ల అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరం అన్నారు. ప్రతిష్ట కళాశాల పర్యావరణ సంరక్షణకు తీసుకుంటున్న చొరవ ప్రశంసనీయం" అని తెలిపారు. ఈ వనమహోత్సవం ద్వారా కళాశాల జీవవైవిధ్యాన్ని అభివృద్ధి చేయడం, పర్యావరణ అవగాహనను పెంచడం, స్థిరమైన ఆరోగ్యపద్ధతులను ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కళాశాల ప్రాంగణంలోని పచ్చదనాన్ని మరింత పెంపొందించడంలో ఇది ఒక కీలక కార్యక్రమంగా నిలిచిందని చెప్పారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కిషోర్, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, వసుంధర కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు.

## తాటిపాములో తల్లి పాల వారోత్సవాలు

తిరుమలగిరి ఆగస్టు 2 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో శనివారం నాడు తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు పుట్టిన ప్రతి బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టించాలని అంగన్వాడి సూపర్వైజర్ కే మంగమ్మ తెలిపారు తల్లిపాల వారోత్సవాలలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టిస్తే ఆ తల్లి నుంచి వచ్చే పాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని పుట్టిన బిడ్డ ఆరోగ్యం గా ఉంటారని తెలిపారు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే బిడ్డకు ఇవ్వాలి ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఐసీపి ఎస్ శోభ మండల అంగన్వాడి టీచర్లు భూషణ్ణు సునీత పుష్పలత మరియు తల్లులు పాల్గొన్నారు

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కు దరఖాస్తు చేసుకోవాలి

తాహసిల్దార్ నాగారం ఆగస్టు 02 ప్రభాత వార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కు దరఖాస్తు చేసుకోవాలని నాగారం మండల తాహసిల్దార్ హరి కిషోర్ శర్మ అన్నారు.శనివారం తాహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్ ఎఫ్ బి ఎస్ దరఖాస్తు చేసుకునేందు 18!!59 సంవత్సరాల వయసు కలిగి భర్తలు మరణించిన స్త్రీలు అర్హులని అన్నారు.ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 20 వేల రూపాయలు నగదు పొందవచ్చు అని అన్నారు.దరఖాస్తు చేసుకునేవారు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కులం సర్టిఫికెట్స్ భర్త మరణ ధ్రువీకరణ పత్రం ఆధార్ కార్డు రేషన్ కార్డు బ్యాంకు అకౌంట్ జిరాక్స్ ఏ పి ఎం వద్ద నుండి ఎన్ఓసి నోటరీ రెండు పాస్ ఫోటోలను జతపరచి ధరఖాస్తును తాసిల్దార్ కార్యాలయం అందజేయాలని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ షాహీన్ బేగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కు దరఖాస్తు చేసుకోవాలి.

పెన్ పహాడ్, ఆగస్టు 02 (ప్రభాత వార్త)

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కు దరఖాస్తు చేసుకోవాలని పెన్ పహాడ్ మండల తాహసిల్దార్ దారావతులాల నాయక్ అన్నారు.శనివారం ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ ఎన్ ఎఫ్ బి ఎస్ దరఖాస్తు చేసుకునేందు 18!!59 సంవత్సరాల వయసు కలిగి భర్త మరణించిన స్త్రీలు అర్హులని అన్నారు.ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 20 వేల రూపాయలు నగదు పొందవచ్చు అని అన్నారు.దరఖాస్తు చేసుకునేవారు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కులం సర్టిఫికెట్స్ భర్త మరణ ధ్రువీకరణ పత్రం ఆధార్ కార్డు రేషన్ కార్డు బ్యాంకు అకౌంట్ జిరాక్స్ ఏ పి ఎం వద్ద నుండి ఎన్ఓసి నోటరీ రెండు పాస్ ఫోటోలను జతపరచి రఖాస్తును తాసిల్దార్ కార్యాలయం అందజేయాలని అని తెలిపారు.

## ఎమ్మెల్యే ని దూషించిన వ్యక్తిపై కేసు నమోదు.

. నూతనకల్.. ఆగస్టు 02 ప్రభాత వార్త.

.సామాజిక మాధ్యమం ఫేస్ బుక్ లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ,పోలీసులను అసభ్య పదజాలంతో దూషిస్తూ పోస్టులు చేసిన వ్యక్తిపై శనివారం కేసు నమోదు చేసినట్లు స్టేషన్ ఇంచార్జ్ వెంకన్న తెలిపారు.మండల పరిధిలోని తాళ్ళసింగారం గ్రామానికి చెందిన జటంగి శ్రీశైలం యాదవ్ తన ఫేస్ బుక్ ఖాతాలో ఎమ్మెల్యే, పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పోస్టు చేసినందున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

## అదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు

మిర్యాలగూడ, ఆగస్టు 2 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం తుంగపహాడ్ అదర్శ పాఠశాలలో 6వ తరగతి నుండి 8వ తరగతి వరకుసీట్ల కోసం స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎల్.రంజిత తెలిపారు. శనివారం స్థానికంగా ఆమె మాట్లాడుతూ స్పాట్ అడ్మిషన్లు ఈనెల 4 నుండి 7 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సీట్లు పొందే విద్యార్థులు టిసి,స్టడీ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. ఇతర సమాచారం కొరకు సెల్ నెం: 9885456744ను సంప్రదించాలన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగల అరెస్టు

### తాళం వేసిన బైక్‌లే టార్గెట్‌గా దొంగతనాలు
### పోలీసులను అభినందించిన ఎస్పీ
### 7 కేసుల్లో 12 మోటార్ సైకిళ్ళు స్వాధీనం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 2*





కన్ను పడిందా బైక్ మాయం అన్నచందంగా తాళం వేసి ఉన్న బైక్‌లను నకిలీ తాళం చెవిలు ఉపయోగిస్తూ మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగలను పోలీసులు అరెస్టు చేశారు. శనివారం నార్కట్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ శివరాం రెడ్డి మాట్లాడుతూ తెలిపిన వివరాల ప్రకారంనార్కెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల బైక్ దొంగతనాల జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా పెట్టీ వాహన తనిఖీల్లో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొనీ 07 కేసుల్లో సుమారు 1600000/- విలువ గల 12 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకుని విచారించారు. నిందితులు1)మట్టిపల్లి.శ్రీకాంత్ తండ్రి యాదయ్య వ॥27 సం,వృత్తి:ఆటోడ్రైవర్నివాసం: జానపదు, పిడుగురాళ్ల. కాగా ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం యన్నారం గ్రామంలో నివసిస్తున్నాడు,2) మట్టిపల్లి. వెంకన్న తండ్రి యాదయ్య వ॥25 సం,వృత్తి:కూలి నివాసం: యన్నారం(గ్రామం)రామన్నపేట మండలం,యాదాద్రి భువనగిరి జిల్లా.3) మట్టిపల్లి. అనిల్ తండ్రి యాదయ్య వ॥26సం,వృత్తి:కూలి నివాసం: యన్నారం(జు)రామన్నపేట మండలం,యాదాద్రి భువనగిరి జిల్లా.అనే నిందితులు 2024 నవంబర్ 3న చెరువుగట్టు గుట్ట పైన తిరుగుడు సతీష్ తండ్రి మల్లయ్య వయస్సు:31,ఇనుపముల గ్రామము,కేతేపల్లి మండలం తన బజాజ్ ప్ల్సర్ బైకును పార్క్ చేసి వెళ్లగా,అదే సమయంలో గుర్తుతెలియని వ్యక్తి అట్టి బైక్ ను దొంగిలించిన విషయంలో పిర్యాదు మేరకు నార్కెట్‌పల్లి పియస్ నందు కేసు నమోదు చేసి, విచారణలో భాగంగా శనివారం యస్.ఐ డి.క్రాంతి కుమార్ తన సిబ్బందితో అమ్మనబోలు రోడ్,నార్కెట్ పల్లి వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా సరైన వాహన పత్రాలు లేకుండా అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా,వారు జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో రద్దీ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొనీ పార్క్ చేసి ఉన్న మోటర్ సైకిల్స్ను నకిలీ తాళం చెవి ఉపయోగించుకుంటూ దొంగతనాలకు పాల్పడుతున్నారు.ఇలా వీరు తెలంగాణలో నార్కెట్ పల్లి,చెరువుగట్టు, చిట్యాల,సూర్యాపేట, ఆంధ్రప్రదేశ్ నందు నర్సరావుపేట, చిలకలూరిపేట, పిడుగురాళ్ల, గుంటూరు,కృష్ణ ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడుతున్నామని ఒప్పుకోగా వీరి వద్ద నుండి 12 బైక్‌లు స్వాదినపరుచుకొని అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచి,జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.వీరి పై తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పలు సెక్షన్ల క్రింద కేసులు నమోదు అయినట్లు తెలిపారు.వీరి నుండి 7 పల్సర్ మోటర్ సైకిళ్ళు,2 హక్షండా గ్లామర్, 1 హెచ్ఎఫ్ డీలక్స్,1 స్ప్లెండర్,1 టివిఎస్ స్కూటీలను స్వాధీన పరుచుకున్నారు.విలాసాలకోసమే నేరాలు: ఏ1 అయిన మట్టిపల్లి శ్రీకాంత్ జల్సాలకు అలవాటు పడి గతంలో ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాలలో పలు బైక్ దొంగతనం కేసులలో జైలు వెళ్ళి వచ్చినా మార్పు రాక తిరిగి మళ్ళీ దొంగతనాలు చేసి సులువుగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో అతని సోదరులు మట్టిపల్లి వెంకన్న, మట్టిపల్లి అనిల్ తో కలిసి తెలుగు రాష్ట్రాలలో వివిధ ప్రాంతాలలో ద్విచక్ర వాహనాల దొంగతనాలకి పాల్పడుతున్నారు.ఇట్టి కేసుల మొదటి నిందితుడైన మట్టిపల్లి శ్రీకాంత్ అరెస్ట్ అయ్యి జైల్ లో ఉన్నాడు,త్వరలో అదుపులోకి తీసుకొనీ పూర్తి వివరాలు తెలపడం జరుగుతుంది.ఈ కేసులను నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో నార్కెట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.నాగరాజు గారి ఆధ్వర్యంలో, పట్టుబడి చేసిన నార్కెట్ పల్లి ఎస్ఐ డి.క్రాంతి కుమార్ మరియు సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్‌లు రాము,జవహర్,జమ్‌దార్ బొడిగె రమేష్,సత్యనారాయణ,కానిస్టేబుళ్లు సత్యనారాయణ, శ్రీకృష్ణ,శివ,తిరుమల్ లను జిల్లా ఎస్పీ అభినందించి నగదు బహుమతిని ప్రకటించారు.

# పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలి

### జిల్లా ఎస్పీ నరసింహ

*మోతె.. ఆగస్టు 2 ప్రభాత వార్త.*



.పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా ఎస్పీ కె. నరసింహ అన్నారు. శనివారం మోతె పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లోని పరిసరాలను, పోలీస్ స్టేషన్ డైరీ, రిషప్షెన్ రిజిష్టర్ , మండల పరిధిలో నమోదవుతున్న నేరాలు, పిర్యాదుల తీరుతెన్నులు, కేసులకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. పోలీసు సిబ్బంది పారదర్శకంగా పని చేయాలని, బాధితులకు సత్వర న్యాయం అందించాలి అని ఆదేశించారు. నాణ్యమైన వేగవంతమైన దర్యాప్తు చేయాలని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. గ్రామ రిజిస్టర్లు, హిస్టరీ షీట్స్, రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్ ను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని,బ్లూ కొట్ విధులు, ప్రెట్రో కార్ విధులు ప్రధానమైనవి సంఘటన స్థలాన్ని త్వరగా చేరుకుని ప్రాథమికంగా బాధితులకు బరోసా కల్పించాలన్నారు. కేసులు పెండింగ్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

*భువనగిరి రూరల్ ఆగస్టు 2 ప్రభాతవార్త*




:భువనగిరి మండలంలోని పలు గ్రామాలలో శనివారం స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో హెచ్ఎండిఏ ద్వారా మంజూరైన నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా అనాజిపురం గ్రామంలోని శ్రీ ఓలేశ్వరం స్వయంభు లక్ష్మీ ్మ నరసింహ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో హెచ్ఎండిఏ నిధుల ద్వారా మంజూరైన 40 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం హెచ్ఎండిఏ నిధులతో రెడ్డి నాయక్ తండాలో 23 లక్షలతో, పచ్చర్ల బోర్డు తండాలో 22 లక్షలతో, బొల్లెపల్లి లో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ప్రజా నాయకుడు రావి నారాయణరెడ్డి విగ్రహా నిర్మాణానికి శంకుస్థాపన, హెచ్ఎండిఏ ద్వారా మంజూరైన 60 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనలో పేద ప్రజల సంక్షేమమే లక్ష యంగా హెచ్ఎండిఏ నిధుల ద్వారా గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రజలందరూ గ్రామాలలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమాలలో మాజీ సర్పంచులు, మాజీఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# స్వల్పంగా తగ్గుతున్న కృష్ణమ్మ

### పాలదార చూసి తిలకిస్తున్న పర్యాటకులు
### పర్యాటకుల ట్రాఫిక్ అంతరాయం లేకుండా
### స్థానిక సీఐ ప్రత్యేక భద్రత ఏర్పాటు

*నాగార్జునసాగర్. ప్రభాతవార్త ఆగస్టు 2 నాగార్జునసాగం*



ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద ప్రవాహం స్వల్పంగా తగ్గడంతో 8 గేట్లు మూసి వేసి18 గేట్లు ఐదు అడుగుల మేర తెలిసి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు,శనివారం సాయంత్రం నాటికి ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో,184110,క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది,అదేవిధంగా ప్రాజెక్టు నుంచి దిగువకు ఔట్ ఫ్లో,184110క్యూసెక్కుల నీరు విడుదల అవుతుంది, ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం,590, అడుగులు,ప్రస్తుతం 585.30 అడుగులుగా ఉంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థం 312.0450,టీఎంసీలు,ప్రస్తుతం నీటి సామర్థం,298.3005,కలిగి ఉంది,ప్రాజెక్టు 18 రేడియల్ క్రస్ట్ గేట్లు ఐదు అడుగుల మేర ఎత్తి 136656,క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది.నాగార్జునసాగర్ లో పర్యాటకుల సందడినాగార్జునసాగర్ ప్రాజెక్టు గేట్ల ద్వారా నీరు దిగువకు విడుదల చేసి ఐదు రోజులు కావడంతో పర్యాటకుల సందడి నెలకొంది,సాగర్ అందాలు చూసేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి,భారీగా పర్యాటకులు ఇక్కడికి చేరుకున్నారు,ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల ద్వారా కృష్ణమ్మ జల ధారను చూసి తిలకిస్తున్న పర్యాటకులు,కృష్ణమ్మ జల ధారను మొబైల్ ఫోన్లో బంధిస్తూ వారి సంతోషాలను బంధుమిత్రులతో,పంచుకుంటున్నారు,రేపు ఆదివారం కావడంతో పర్యాటకుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది,జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ట్రాఫిక్ అంతరాయం కలపకుండా నాగార్జునసాగర్ సర్కిల్ సీఐ శ్రీను నాయక్,మరియు విజయపురి టౌన్ ఎస్ఐ ముత్తయ్య,రహదారులలో ట్రాఫిక్ నియంత్రణ నిర్మూలించేందుకు ప్రత్యేక భద్రతలు ఏర్పాటు చేశారు.పర్యాటకులు రహదారిపై వాహనాలు నిలపకూడదు, మరియు కృష్ణ నదిలో స్థానాలు నిషేధించడం జరిగిందని పర్యాటకులకు తెలియజేశారు.



# యూరియాను అధిక రేట్లకు విక్రయిస్తే కఠిన చర్యలు

### -ఇంచార్జి ఏడిఏ దీరావత్ సైదానాయక్

*మిర్యాలగూడ, అగస్టు 2 ప్రభాతవార్త*

యూరియాను అధిక రేట్లకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ ఇంచార్జి ఏడిఏ దీరావత్ సైదానాయక్అన్నారు. శనివారం పట్టణంలోని ఎరువుల దుకాణాలను తహశీల్దార్ సురేష్‌కుమార్‌తో కలిసి అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డీలర్లు స్టాక్ రిజిస్టర్ నోటీస్ బోర్డు విధిగా ర్వహించాలని, రైతుల నుండి అదార్‌కార్డు తీసుకొనిఎరువులను ఈపాస్ మిషన్ ద్వారా విక్రయించాలన్నారు. మిర్యాలగూడ డివిజన్‌లో యూరియా కొరత ఎక్కడ లేదని, సరిపోను యూరియా ఉన్నందున,రైతులు అందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. యూరియాను ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

